ప్రతి అక్షరం ప్రజాహితం
RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com
నేటి ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
సంపుటి - 02 సంచిక -126 పేజీలు - 08 వెల - 04/- గురువారం 20 ఫిబ్రవరి 2025

# ఎపి మిర్చి రైతులను ఆదుకోండి

**కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు సిఎం చంద్రబాబు లేఖ**



**నేటి ఢిల్లీ సిఎం ప్రమాణానాఇకి హాజరు**

**పనిలోపనిగా పలువురు కేంద్రమంత్రులతో భేటీ**

7లో

**రాష్ట్రానికి సంబంధించి పలు అంశాలపై చర్చ**

**మెరిట్ ప్రకారమే విసిల నియామకం చేపట్టామని వ్యాఖ్య**



**అమరావతి,ఫిబ్రవరి 19 ఆంధ్ర ప్రగతి :** ఏపీలో మిర్చి రైతులను ఆదుకునేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు కోరారు. ఈ మేరకు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు ఆయన లేఖ రాశారు. మార్కెట్ జోక్యం ద్వారా తగ్గిన ధరను భర్తీ చేసేలా చూడాలని కోరారు. సాగు వ్యయానికి, విక్రయధరకు మధ్య వ్యత్యాసాన్ని గుర్తించాలని కోరారు. 50 శాతం నిష్పత్తిలో కాకుండా వందశాతం నష్టాన్ని కేంద్రం భరించాలని పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రైతులను ఆదుకోవాలని చంద్రబాబు కోరారు. గడిచిన 10 ఏళ్లుగా మిర్చి ఉత్పత్తి, ధరలపై వివరాలను సీఎం సమర్పించారు. ఇదిలావుంటే ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నత విద్య సరికొత్త అధ్యాయాన్ని సూచిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. వైస్ ఛాన్సలర్లను పూర్తి మెరిట్ ఆధారంగా నియమించామని తెలిపారు. మిగతాది 2లో...

# ప్రకృతి వైపరీత్యాలకు కేంద్రం ఫండ్

**ఏపీకి రూ. 608.8 కోట్లు**

**తెలంగాణకు రూ. 231.75 కోట్లు**

**2024లో ప్రకృతి వైపరీత్యాలకు ప్రభావితమైన 5 రాష్ట్రాలకు రూ. 1554.99 కోట్లు**

**అమిత్ షా నేతృత్వంలో భేటీ అయిన ఉన్నత స్థాయి కమిటీ**

**నిధుల మంజూరుకు ఆమోదం**



ఫిబ్రవరి 19 ఆంధ్ర ప్రగతి : రెండు తెలుగు రాష్ట్రాలకు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా శుభవార్త తెలిపారు. 2024లో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటం, తుపాను వంటి ప్రకృతి వైపరీత్యాలకు ప్రభావితమైన ఐదు రాష్ట్రాలకు నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ (ఎన్‌డీఆర్ఎఫ్) కింద రూ. 1554.99 కోట్ల అదనపు సహాయం అందించేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మిగతాది 2లో...



# ఢిల్లీ సిఎంగా రేఖాగుప్తా ఎంపిక

**ఆమోదించిన బిజెపి శాసనసభా పక్షం**

**ప్రధానిఅధ్యక్షతన బిజెపి భేటీలో నిర్ణయం**

**నేడు రామ్‌లీలా మైదానంలో సిఎంగా రేఖాగుప్తా ప్రమాణం**

**ప్రమాణ కార్యక్రమానికి హాజరవుతున్న ఎన్‌డిఎ పక్ష నేతలు**

2లో

# వందశాతం మళ్లీ మనదే అధికారం

**బిఆర్‌ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో కెసిఆర్**

**అన్నిరంగాల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం**

**కాంగ్రెస్ వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**పార్టీ సభ్యత్వ నమోదు, ప్లీనరీపై చర్చ**

హైదరాబాద్,: తెలంగాణలో మళ్లీ వందశాతం అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ధీమా వ్యక్తం చేశారు. మిగతాది 2లో...



# మిర్చి రైతులను పట్టించుకోని బాబు



**కూటమి ప్రభుత్వంలో రైతుల బతుకు ఆగం**

**ప్రభుత్వ నిర్లక్ష్యంతో కష్టాలు పడుతున్న రైతులు**

**మా హయాంలో గిట్టుబాటు ధరలతో రైతులను ఆదుకున్నాం**

**పెట్టుబడి సాయం లేదు..**

**సున్నా వడ్డీ రావడం లేదు**

**గుంటూరు మిర్చియార్డును సందర్శించిన జగన్**

**ప్రభుత్వ తీరుపై ఘాటు విమర్శలు**

2లో

# శ్రీశైలంలో శివరాత్రి శోభ

**యాగశాల ప్రవేశంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం**

**- భారీగా ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు**



7లో

# హైకోర్టు బెంచ్ ఏర్పాటులో తుది నిర్ణయం మాదే

**ప్రభుత్వ ప్రతిపాదనకు వ్యతిరేకంగా పిటిషన్ దాఖలు**

**విచారణను మూడు నెలలకు వాయిదా వేసిన హైకోర్టు**



7లో

# మనవసేవే మాధవసేవ అన్నది మన హైందవ ధర్మం

**ప్రపంచం యావత్తూ భారత్ వైపు అందుకే చూస్తోంది**

**పూజలు, పండగలు, ఆలయాలు మన సంస్కృతిలో భాగం**

**తిరుపతి దేవాలయాల ఎక్స్‌పోలో మంత్రి లోకేశ్ వెల్లడి**

**తిరుమలలో దర్శన ఇబ్బందులు తొలగించేలా చర్యలకు హామీ**



2లో

# ఏపీ కేబినెట్ భేటీ వాయిదా...

**ఫిబ్రవరి 20న జరగాల్సిన ఏపీ కేబినెట్ భేటీ**

**అదే రోజున ఢిల్లీలో సీఎం ప్రమాణ స్వీకారం**

**ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరవుతున్న సీఎం చంద్రబాబు**



ఫిబ్రవరి 19 ఆంధ్ర ప్రగతి : సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరగాల్సి ఏపీ కేబినెట్ భేటీ వాయిదా పడింది. ఈ నెల 20న రాష్ట్ర కేబినెట్ భేటీ నిర్వహించాలని భావించారు. అయితే, ముఖ్యమంత్రి చంద్రబాబు అదే రోజున ఢిల్లీ వెళుతున్నారు. ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆహ్వానం అందుకున్న ముఖ్యమంత్రుల్లో చంద్రబాబు కూడా ఉన్నారు. ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని బీజేపీ హైకమాండ్ ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోంది. ప్రధాని మోదీ ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారు. దాంతో చంద్రబాబు కూడా ఢిల్లీ వెళుతున్నారు. చంద్రబాబు ఢిల్లీ నుంచి తిరిగొచ్చాక కేబినెట్ భేటీ రీషెడ్యూల్ చేసే అవకాశం ఉంది. త్వరలోనే ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో... రాష్ట్ర కేబినెట్ భేటీ కానుంది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# ఢిల్లీ సిఎంగా రేఖాగుప్తా ఎంపిక

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 19 ఆంధ్ర ప్రగతి :** ఢిల్లీ సీఎం ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. షాలీమార్ బాగ్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన రేఖా గుప్తాను బీజేపీ ఎమ్మెల్యేలు సీఎంగా ఎన్నుకున్నారు. రామ్‌లీలా మైదానంలో జరిగే కార్యక్రమంలో ఆమె ఢిల్లీ సీఎంగా ప్రమాణస్వీకారం చేస్తారు. ముందునుంచీ ఆమె పేరుపైనే ప్రధాని మోడీ,అమిత్ షాలు మొగ్గు చూపారు. విద్యార్థి దశ నుంచి బిజెపి రాజకీయాలతో పెనవేసుకున్న రేఖాగుప్తాను బిజెపి అధిష్టానం గుర్తించి సిఎం పీఠంపై కూర్చోబెట్టింది. ఢిల్లీ ఎన్నికలు 5న జరగగా ఫిబ్రవరి8వ తేదీన ఫలితాలు వెల్లడైనప్పటినుంచి ఢిల్లీ సీఎంగా బీజేపీ ఎవరిని ఎంపిక చేస్తుందనే ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది.ఈ క్రమంలో బుధవారం సమావేశమైన బీజేపీ శాసనసభ పక్షం సీఎం అభ్యర్థిని ఎన్నుకుంది. రేఖాను ఎంపిక చేసినట్లు ప్రకటించారు. గురువారం రామ్‌లీలా మైదానంలో జరిగే ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో పాటు ఎన్డీయే పాలిత రాష్ట్రాల సీఎంలు హాజరవుతారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారు. ఢిల్లీ సీఎం ఎంపిక కోసం కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్, బీజేపీ జాతీయ కార్యదర్శి ఓపీ దన్కర్‌ను బీజేపీ అధిష్టానం నియమించింది. ఢిల్లీ బీజేపీ ఎమ్మెల్యేలతో సమావేశమైన ఈ ఇద్దరు పరిశీలకులు శాసనసభ్యుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అదే సమయంలో అధిష్టానం నిర్ణయాన్ని సభ్యుల ముందుంచారు. చివరిగా ఏకగ్రీవంగా రేఖా గుప్తా పేరును ఢిల్లీ సీఎంగా ఎన్నుకున్నారు. ఢిల్లీ శాసనసభ ఎన్నికల ఫలితాలు విడుదలై 12 రోజులు పూర్తయినా.. సీఎం ఎవరనేదానిపై క్లారిటీ రాలేదు. బీజేపీ శాసనసభపక్ష సమావేశం జరగడానికి ముందువరకు కూడా పది పేర్లు వినిపించాయి. ముందుగానే బీజేపీ అధిష్టానం ఢిల్లీ సీఎం ఎవరనేదానిపై ఓ నిర్ణయానికి వచ్చినప్పటికీ ఆ పేరు బయటకు రాకుండా చివరవరకు గోప్యత పాటించింది. ఢిల్లీ సీఎం ఎంపిక కోసం నియమించిన పరిశీలకులు ఎమ్మెల్యేల సమావేశంలో అధిష్టానం నిర్ణయాన్ని వెల్లడించారు. బీజేపీ హైకమాండ్ నిర్ణయానికి ఎమ్మెల్యేలంతా ఓకే చెప్పడంతో ఎలాంటి వివాదం లేకుండా ఢిల్లీ సీఎం ఎంపిక జరిగిపోయింది. ముఖ్యంగా రేఖా గుప్తా, ఢిల్లీ బీజేపీ మాజీ అధ్యక్షుడు విజేందర్ గుప్తా, సతీష్ ఉపాధ్యాయ్, పవన్ శర్మ, ఆశిష్ సూద్, శిఖా రాయ్, పర్వేష్ సాహిబ్ సింగ్, రవీంద్ర ఇంద్రరాజ్ సింగ్, కైలాష్ గంగ్వాల్, అనిల్ గోయల్, రాజ్ కుమార్ భాటియా పేర్లు వినిపించాయి. అనూహ్యంగా రేఖ గుప్తాను బీజేపీ ఢిల్లీ సీఎంగా ఎంపిక చేసింది. గతంలో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ సీఎంల ఎంపికలో అనూహ్యంగా కొత్తపేర్లను తెరపైకి తీసుకువచ్చింది. సామాజిక సమీకరణలతో పాటు తాజా రాజకీయ పరిస్థితులను పరిగణలోకి తీసుకుని బీజేపీ ముఖ్యమంత్రులను ఎంపిక చేస్తూ వస్తున్న విషయం తెలిసిందే. ఇదే సూత్రాన్ని ఢిల్లీ సిఎం ఎంపికలోనూ బిజెపి పాటించింది.

# మిర్చి రైతులను పట్టించుకోని బాబు

**గుంటూరుఫిబ్రవరి 19 ఆంధ్ర ప్రగతి :** : ఏపీలో ఏ ఒక్క రైతూ సంతోషంగా లేదని, ఈ దీనస్థితికి కూటమి ప్రభుత్వమే కారణమని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు చాలా కష్టాలు పడుతున్నారు. ఏ ఒక్క రైతూ సంతోషంగా లేదు. ఏ పంటకూ గిట్టుబాటు లేకుండా పోయింది. దీంతో రైతులు బతికే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం గుంటూరు మిర్చి రైతులకు సంఘీభావం తెలిపిన ఆయన.. అనంతరం మీడియాతో మాట్లాడారు. గతంతో వైఎస్సార్‌సీపీ పాలనలో రైతులకు చేసిన మేలును వివరించిన ఆయన.. ఈ కూటమి ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందని మండిపడ్డారు.మా హయాంలో.. రైతులు నష్టపోకుండా గిట్టుబాటు ధర కల్పించాం. రూ.21 వేల నుంచి రూ. 27 వేల దాకా వచ్చేది. పెట్టుబడి సాయం చేసి రైతులకు అండగా నిలిచాం. వైఎస్సార్‌సీపీ హయాంలో రైతే రాజు. కానీ, కూటమి ప్రభుత్వం రైతును దగా చేసింది. ఈ ప్రభుత్వం పెట్టుబడి సాయం సాయం ఇవ్వలేదు. రైతులకు సున్నా వడ్డీ రాని పరిస్థితి నెలకొంది. గతంలో కల్తీ విత్తనాలు అమ్మితే భయపడేవారు. ఇప్పుడు సర్కారే దగ్గరుండి



కల్తీ విత్తనాలు అమ్మిస్తోంది. ప్రైవేటు డీలర్లు 500 ఎక్కువ ధరకు ఎరువులు అమ్ముతున్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు లభించడం లేదని అన్నారు. మిర్చి రైతుల అవస్థలను చంద్రబాబు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. రైతులు పండించిన పంటను కూడా అమ్ముకోలేని పరిస్థితి ఉందన్నారు. మిర్చి పంటకు కనీసం రూ.11 వేలు కూడా గిట్టుబాటు ధర లేదు. ఆర్బీకే వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. ఈ ఏడాది దిగుబడి కూడా బాగా తగ్గిపోయింది. రైతులను దళారీలకు అమ్మేసే పరిస్థితి కనిపిస్తోంది. ఎరువులను బ్లాక్‌లో కొనాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. జగన్ గుంటూరు పర్యటన నేపథ్యంలో భారీగా జనం తరలి వచ్చారు. మిర్చి యార్డ్ బయటకు వచ్చిన వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతుండగా .. సీఎం అంటూ నినాదాలతో ఆ ప్రాంతమంతా మారుమోగిపోయింది. దీంతో ఆయన ఏం మాట్లాడుతున్నారో వినిపించకుండా పోయింది. ఆపై పక్కకు వచ్చిన ప్రజల నినాదాల నడుమే మీడియాతో బిగ్గరగా మాట్లాడాల్సి వచ్చింది. ఈ క్రమంలో 'కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్క రైతూ సంతోషంగా లేదు ' అని వైసిపి అధినేత జగన్ విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు చాలా కష్టాలు పడుతున్నారని అన్నారు. ఏ ఒక్క రైతూ సంతోషంగా లేదని చెప్పారు. ఏ పంటకూ గిట్టుబాటు లేకుండా పోయిందని, దీంతో రైతులు బతికే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం పెట్టుబడి సాయం ఇవ్వలేదనీ, రైతులకు సున్నా వడ్డీ రాని పరిస్థితి నెలకొందని అన్నారు. మిర్చి రైతుల అవస్థలను చంద్రబాబు ఏమాత్రం పట్టించుకోవడం లేదని జగన్ ధ్వజమెత్తారు. రైతులు పండించిన పంటను కూడా అమ్ముకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ ఏడాది దిగుబడి కూడా బాగా తగ్గిపోయిందన్నారు. రైతులను దళారీలకు అమ్మేసే పరిస్థితి కనిపిస్తోందని, ఎరువులను బ్లాక్‌లో కొనాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. చంద్రబాబు ఇప్పటికైనా కళ్లు తెరవాలని జగన్ అన్నారు. రాబోయే రోజుల్లో రైతులకు అండగా వైసిపి ఉద్యమిస్తుందని వైఎస్ జగన్ తెలిపారు.

# మనవసేవే మాధవసేవ అన్నది మన హైందవ ధర్మం

**తిరుపతి,ఫిబ్రవరి 19 ఆంధ్ర ప్రగతి :** హిందూ ధర్మం సనాతన ధర్మం.. మానవ సేవే మాధవ సేవ అన్నదే హిందూ ధర్మం సారమని మంత్రి నారా లోకేశ్ అన్నారు. సాటి మనుషులకు, సమాజానికి సేవ చేస్తే, ఆ దేవుడికి సేవ చేసినట్టేనని హిందూ ధర్మం చెబుతోందన్నారు. తిరుపతిలో జరిగిన అంతర్జాతీయ దేవాలయాల కన్వెన్షన్,ఎక్స్‌పో ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి లోకేష్.. మన దేశ సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవని అన్నారు. ఇప్పుడు ప్రపంచం మొత్తం మన వైపు చూస్తుందన్నారు.. మన సంస్కృతిలో ఆలయాలు, పండుగలు, పూజలు అనేది కీలకమైన భాగం అని వెల్లడించారు.. ఎంత
టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వచ్చినా మానవ సమాజాన్ని నడిపించేది ఆ దేవదేవుడేనని అన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలు సైతం.. వారి ప్రయోగం సక్సెస్ కావాలని చెంగాలమ్మ ఆలయంలోనో.. తిరుమల శ్రీవారి ఆలయంలోనో ముందు రోజు పూజలు చేస్తారు. నమ్మకం మాత్రమే గాక ఇదొక నిజం. అందుకే ప్రజల్లో భక్తి భావాన్ని పెంచేందుకు ప్రభుత్వాలు, దేవాలయ వ్యవస్థలు, సంస్థలు కృషి చేయాలి.. దీని ద్వారా సమాజంలో మంచిని పెంచవచ్చన్నారు. పిల్లలకు గంటలకు గంటలు ఫోన్లు, ట్యాబ్ లు ఇచ్చే పద్ధతికి స్వస్తి చెప్పాలని సూచించారు నారా లోకేష్.. ఆ సమయంలో మన పురాణాలు, మన దేవుళ్లు, మన పండుగలు, ఆచారాల గురించి చెప్పే పుస్తకాలు ఇవ్వాలని.. సూపర్ మ్యాన్, స్పైడర్ మ్యాన్ ల కంటే మన హనుమాన్ శక్తి వంతుడు అని చెప్పాలన్నారు. హారీపోర్టర్ కథల కంటే మన పురాణాల్లో ఉన్న కథలు ఇంకా బాగుంటాయని వివరించాలి. ఎవెంజర్స్ ఎండ్ గేం, క్యాప్టెన్ అమెరికా, అవతార్ సినిమాల కంటే.. మన శ్రీకృష్ణుడి లీలలు, మన శ్రీ రాముడి గొప్పతనం గురించి చెప్పాలి. అందరం కలిసి సంస్కృతిని కాపాడుకోవాలన్నారు.. వాట్సాప్ ద్వారా ఆలయాల సేవలు, డ్రోన్ నిఘా వంటి సాంకేతిక ఆధారిత కార్యక్రమాలతో మన ఆధ్యాత్మిక సంప్రదాయాలను కాపాడుతూ.. ఆలయాల పాలనా వ్యవస్థను ఆధునీకరించడంలో ఏపీ ప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. శ్రీవారి దర్శనానికి భక్తులు బారులు తీరకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేశ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ ఎక్స్‌పోలో భాగంగా నిపుణుల మధ్య ఆలయాలపై చర్చలు, వర్క్‌షాపులు నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. తిరుమలలో టికెట్ బుకింగ్, ఆలయ సర్వీసులు మరింత సరళతరం చేస్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి వచ్చాయని, భక్తులను ఆలయాలకు మరింత చేరువ చేసే దిశగా చర్యలు చేపడతామన్నారు. డ్రోన్లు, ఏఐ వినియోగంతో భక్తుల రద్దీ నియంత్రణకు చర్యలు తీసుకుంటామన్నారు. తిరుపతి ఘటన దృష్ట్యా భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం ఆదేశించారని తెలిపారు.

# వందశాతం మళ్లీ మనదే అధికారం

(మొదటి పేజి తరువాయి)

పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఇక దృష్టి పెడతానని కేసీఆర్ అన్నారు. బుధవారం ఉదయం బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో కెసిఆర్ మాట్లాడుతూ .. ఏప్రిల్ 10 నుంచి 27 వరకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని ప్రకటించారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అక్టోబర్, నవంబర్‌లో పార్టీ అధ్యక్ష ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో జరిగింది. భేటీలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలపై కార్యక్రమాల నిర్వహణపై, సభ్యత్వ నమోదు, సంస్థాగత కమిటీలు, ప్లీనరి అంశాలపై నేతలతో కేసీఆర్ చర్చించి.. శ్రేణులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావం మొదలు ఇప్పటి వరకు సుదీర్ఘ ప్రస్థానాన్ని పార్టీ నేతలకు గుర్తు చేశారు. ఉద్యమం, తెలంగాణ అభివృద్ధి కోసం చేసిన కృషిని వివరించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని.. ప్రజల కోసం పోరాటం చేయాలని శ్రేణులకు కేసీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదని స్పష్టం చేశారు. ప్రజల కష్టాలు బీఆర్ఎస్‌కు మాత్రమే తెలుసునన్నారు. వందశాతం మళ్లీ అధికారంలోకి వస్తామని చెప్పారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ కాంగ్రెస్ పాలనలో మళ్లీ వెనక్కి వెళ్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలని పిలుపునిచ్చారు.భారాస మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదు. ప్రజల కష్టాలు భారాసకు మాత్రమే తెలుసు. వంద శాతం మళ్లీ అధికారంలోకి వస్తాం. పోరాడి సాధించుకున్న తెలంగాణ మళ్లీ వెనక్కిపోతోంది. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలి.'ఏడాది పొడవునా భారాస రజతోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలి. ఏప్రిల్ 10న హైదరాబాద్‌లో భారాస ప్రతినిధుల సభ. రజతోత్సవ కార్యక్రమాల కోసం సబ్ కమిటీలు ఏర్పాటు చేయాలి. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఇక నుంచి దృష్టి సారిస్తాం అని అన్నారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ ఉంటుంది. ఏప్రిల్ 10 నుంచి 27 వరకు సభ్యత్వ నమోదు. ఆ తర్వాత సంస్థాగత కమిటీల ఏర్పాటు. అక్టోబరు, నవంబర్‌లో పార్టీ అధ్యక్షత ఎన్నిక. పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం అందరూ కష్టపడాలి. ఒక్కసారి ఓటమికే కొట్టుకుపోయే పార్టీ కాదు భారాస. ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని రాష్ట్రాన్ని సాధించిన పార్టీ. ఎమ్మెల్యేలు పార్టీ మారిన 10 స్థానాల్లో ఉప ఎన్నికలు ఖాయం. ప్రజల్లో ప్రభుత్వం గ్రాఫ్ పడిపోతోంది.. ఇక లేవదు. పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ పటిష్ఠంగా నిర్మించాలి. పార్టీ, ప్రజల శాశ్వత విజయం కోసం పనిచేయాలి' అని కేసీఆర్ సూచించారు. అంతకు ముందు ఎర్రవెల్లిలోని వ్యవసాయక్షేత్రం నుంచి కేసీఆర్ తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు తెలంగాణ భవన్ వద్ద పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు రాష్ట్ర కార్యవర్గం, జిల్లా అధ్యక్షులు, ప్రస్తుత, మాజీ ఎంపీలు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు హాజరయ్యారు.

# ఎపి మిర్చి రైతులను ఆదుకోండి

(మొదటి పేజి తరువాయి)

భావి పౌరులను తీర్చిదిద్దడంలో ఉన్నత విద్య కీలక పాత్ర పోషిస్తోందన్నారు. గత పాలనలో రాజకీయ ప్రభావం, లాబీయింగ్‌తో వీసీల నియామక పక్రియ బలహీనపడిందని విమర్శించారు. తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెరిట్ ఆధారిత వ్యవస్థ.. సేవ చేయడానికి అర్హులైన వ్యక్తులను నియమించేలా చేస్తుందన్నారు. సామాజిక న్యాయాన్ని ప్రోత్సహిస్తూనే ఈ విధానం ఇప్పటికే ఫలితాలను అందిస్తోందని సీఎం వెల్లడించారు. మొదటిసారిగా ఎస్టీ మహిళ ప్రొఫెసర్ ప్రసన్నశ్రీ వైస్ ఛాన్సలర్‌గా నియమితుల య్యారన్నారు. ఇది విద్య, సామాజిక న్యాయానికి గర్వకారణమైన మైలురాయిగా సీఎం పేర్కొన్నారు. కొత్తగా నియమితులైన వైస్ ఛాన్సలర్లందరినీ సీఎం అభినందించారు. విద్య, విజ్ఞానాన్ని అభివృద్ధి చేయడంలో వారి పదవీకాలం విజయవంతం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు.

# ప్రకృతి వైపరీత్యాలకు కేంద్రం ఫండ్

(మొదటి పేజి తరువాయి)

ఈ మేరకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా నేతృత్వంలో భేటీ అయిన ఉన్నత స్థాయి కమిటీ ఈ నిధుల మంజూరును ఆమోదించింది. ఇక మొత్తం రూ. 1554.99 కోట్లలో ఏపీకి రూ. 608.8 కోట్లు, తెలంగాణకు రూ. 231.75 కోట్లు, త్రిపురకు రూ. 288.93 కోట్లు, ఒడిశాకు రూ. 255.24 కోట్లు, నాగాలాండ్ కు రూ. 170.99 కోట్లు ఇవ్వాలని ఉన్నత స్థాయి కమిటీ నిర్ణయించింది.

# 24న పిఎం కిసాన్ నిధులు విడుదల

**న్యూఢిల్లీఫిబ్రవరి 19 ఆంధ్ర ప్రగతి :** దేశవ్యాప్తంగా ఉండే రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. అన్నదాతల పెట్టుబడుల సహాయార్థం ఇచ్చే పిఎం కిసాన్ పథకం 19వ విడత విడుదల తేదీని కేంద్రం ప్రకటించింది. బిహార్‌లోని భాగల్పూర్‌లో ఈ నిధులను ప్రధాని నరేంద్రమోదీ 24న విడుదల చేస్తారు. తద్వారా ఇందులో నమోదు చేసుకున్న ప్రతి రైతు ఖాతాలో రూ.2వేలు జమా కానున్నాయి.ఈ పథకం దార్వా 9.7 కోట్ల మంది రైతులకు లబ్ది చేకూరుతుందని అధికారులు తెలిపారు. ఈ నిధులను అందుకోవాలంటే.. ఇ-కెవైసి పూర్తి చేసి.. ఎన్‌పిసిఐ, ఆధార్‌తో అనుసంధానించిన బ్యాంకు ఖాతా ఉండటం తప్పనిసరి. పిఎం కిసాన్ వెబ్‌సైట్‌లో తమ స్టేటస్ కానీ, రైతుల పేరు ఉందో లేదో తెలుసుకోవచ్చని అన్నారు. అంతేకాక.. పిఎం కిసాన్ యాప్ కూడా అందులో ఉందని పేర్కొన్నారు..

# హైదరాబాద్ టు విజయవాడ వెళ్లే వారికి 10శాతం రాయితీ

**హైదరాబాద్,ఫిబ్రవరి 19 ఆంధ్ర ప్రగతి :** ప్రయాణికులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) విజయవాడ రూట్‌లో ప్రయాణించే వారికి ఈ గుడ్‌న్యూస్ అందించింది. హైదరాబాద్-విజయవాడ మార్గంలో ప్రత్యేక రాయితీలను ప్రకటిస్తున్నట్లు తెలంగాణ ఆర్టీసీ వెల్లడించింది. లహరి- నాన్ ఏసీ స్లీపర్ కమ్ సీటర్, సూపర్ లగ్జరీ సర్వీసుల్లో 10 శాతం రాయితీ, అదే రాజధాని ఏసీ బస్సుల్లో 8 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు టీజీఆర్టీసీ తెలిపింది. ఈ మేరకు బుధవారం ఆర్టీసీ యాజమాన్యం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ రాయితీతో కల్పించే డిస్కౌంట్ సదుపాయాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలని సూచించింది. టీజీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ కోసం అధికారిక వెబ్‌సైట్‌ని సందర్శించాలని సూచించింది. ఈ విషయాన్ని టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ (ట్విట్టర్) వెల్లడించారు. విజయవాడ రూట్‌లో ప్రయాణించే వారికి టికెట్లపై ఆర్టీసీ డిస్కౌంట్ ఇస్తున్నట్లు తెలిపారు.

# ఢిల్లీ రైలు ప్రమాద ఘటనపై హైకోర్టు ఆగ్రహం

## పరిమితికి మించి టిక్కెట్లు ఎందుకు అమ్మారని ప్రశ్న

## వివరణ ఇవ్వాలని కేంద్రానికి, రైల్వేశాఖకు ఆదేశం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 19 ఆంధ్ర ప్రగతి ::** ఢిల్లీ రైలు ప్రమాద ఘటనపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిందిపరిమితికి మించి టిక్కెట్లు ఎందుకు అమ్మారని ప్రశ్నించింది. ఇందుకు వివరణ ఇవ్వాలని కేంద్రానికి, రైల్వేశాఖకు ఆదేశం ఇచ్చింది. ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో గతవారం తొక్కిసలాట జరిగి 18 మంది మృతి చెందిన ఘటనపై కేంద్రం, భారత రైల్వేలపై ఢిల్లీ హైకోర్టు బుధవారంనాడు తీవ్ర స్థాయిలో స్పందించింది. పరిమితికి మించి ఎక్కువ టికెట్లు ఎందుకు అమ్మారని చీఫ్ జస్టిస్ డీకే ఉపాధ్యాయ్, జస్టిస్ తుషార్ గేదెలతో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. దీనిపై సమాధానం ఇవ్వాల్సిందిగా కేంద్రంతో పాటు, రైల్వేశాఖను ఆదేశించింది. రైలు బోగీల్లో సంఖ్యను పరిమితం చేయడం, దానిని ఉల్లంఘించిన వారికి 6 నెలల జైలు విధించే రైల్వే యాక్ట్‌లోని సెక్షన్‌ను అమలు చేసేలా చూడాలని కోరుతూ దాఖలైన ప్రజాప్రయోజనాల వ్యాజ్యంపై కోర్టు విచారణ జరిపింది. 'ప్రయాణికుల సంఖ్యను పరిమితం చేసేలా ఉన్న నిబంధనలు అమలు చేయడం, జరిమానాలు విధించడంపై మీరు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? ఇంత చిన్న విషయాన్ని మీరు తూ.చ. తప్పకుండా అమలు చేసి ఉంటే పరిస్థితి ఇంతవరకూ వచ్చేది కాదు. రద్దీ సమయాల్లో కనీసం సంఖ్యకు తగ్గట్టుగా సీటింగ్ కెపాసిటీ పెంచి ఉండాలి. దాన్ని కూడా నిర్లక్ష్యం చేసినట్టు కనిపిస్తోంది. బెర్త్‌ల సంఖ్య కంటే ఎక్కువ టికెట్లు ఎందుకు అమ్మారు?' అని ధర్మాసనం ఈ సందర్భంగా ప్రశ్నించింది. ల్గ÷కోర్టు తీవ్ర స్థాయిలో నిలదీయడంలో రైల్వేల తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ, కోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకుంటామని, పరిస్థితికి సంబంధించిన అన్ని అంశాలను రైల్వే బోర్డు పరిశీలిస్తుందని తెలిపారు. దీంతో తదుపరి విచారణను మార్చి 26వ తేదీకి ధర్మాసనం వాయిదా వేసింది.

# ఎమ్మెల్యేల శిక్షణాతరగతులు వాయిదా


## ఎమ్మెల్సీ కోడ్‌తో వాయిదా వేసిన ప్రభుత్వం

**అమరావతి,ఫిబ్రవరి 19 ఆంధ్ర ప్రగతి :** ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఎమ్మెల్యేల శిక్షణ తరగతుల కార్యక్రమం వాయిదా పడింది. దీంతో ఈ కార్యక్రమాన్ని ఎప్పుడు నిర్వహించేది తర్వాత తెలియజేస్తామని ప్రభుత్వం వెల్లడించింది. ఏపీ బడ్జెట్ సమావేశాలు.. ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ప్రారంభంకానున్నాయి. ఆ క్రమంలో రెండు రోజుల ముందు అంటే.. ఫిబ్రవరి 22, 23 తేదీల్లో ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు నిర్వహించాలని అసెంబ్లీ స్పీకర్ సీహెచ్ అయ్యన్నపాత్రుడు నిర్ణయించారు. కానీ ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని వాయిదా వేశారు. మరోవైపు ఈ ఎమ్మెల్యేల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలంటూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను స్పీకర్ అయ్యన్నపాత్రుడి తో పాటు డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు స్వయంగా కలిసి ఆహ్వానించారు. అలాగే మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడును సైతం వారు ఆహ్వానించారు. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా ఈ కార్యక్రమం వాయిదా పడింది.ఇక అసెంబ్లీ బ్జడెట్ సమావేశాలు ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో భాగంగా మార్చి 3వ తేదీన రాష్ట్ర బడ్జెట్‌ను.. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నారు. తెలుగు రాష్ట్రాల్లో మొత్తం ఆరు ఎమ్మెల్సీ పదవులకు ఎన్నికలు జరగనున్నాయి. ఇవి ఫిబ్రవరి 27న ఎన్నిక జరగనుంది. వీటి ఫలితాలు మార్చి 3వ తేదీన వెలువడనున్నాయి.

# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అల్ట్రా సౌండ్ మిషన్ ఏర్పాటు చేయాలి

ఆంధ్ర ప్రగతి నంద్యాలఫిబ్రవరి 19:

నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అల్ట్రా సౌండ్ మిషన్ ఏర్పాటు చేసి డాక్టర్ను నియమించాలి. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో మంచినీటి సదుపాయం కల్పిస్తూ మరుగుదొడ్లు శుభ్రం చేస్తూ అనారోగ్యానికి గురి అయిన వారి ప్రాణాలను కాపాడాలి. ప్రభుత్వము వైద్యం కోసమే కృషి చేస్తున్నాము. అందరికీ వైద్య సదుపాయాలు కల్పిస్తున్నాము. డాక్టర్లు నియమిస్తున్నాము అని ముఖ్యమంత్రి ఉన్నత స్థాయి అధికారులతో సమావేశం వేసి తెలియపరిచినారు. కానీ నంద్యాలలో మాత్రము అందుకు విరుద్ధంగా ఉన్నది ఇప్పటికైనా మేల్కొని అన్ని సదుపాయాలు కల్పించి డాక్టర్లను నియమించి ప్రజల ప్రాణాలను పరిరక్షించాలని ఆవాజ్ జిల్లా కార్యదర్శి మస్తాన్వలి డిమాండ్ చేశారు.మరియు వక్ఫ్‌బోర్డు చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయము అని 24వ తేదీ నుండి జరిగే శాసనసభ సమావేశాల్లో శాసనమండలిలో టిడిపి జనసేన వైసిపి ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు అందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలి. అలాగే టిడిపి జనసేన వైసిపి ఎంపీలు పార్లమెంటు ఉభయ సభల్లో వ్యతిరేకించాలి. అలా చేయనప్పుడు ముస్లిం సోదరులు ఎవరైతే బహిరంగ సభలో మాట్లాడుతూ జన సమీకరణ చేస్తూ వెళ్తున్న ప్రజలకు కూడా ముస్లిం సమాజానికి మేలు చేయని మంత్రులు ఎమ్మెల్యేలు రాజీనామాలు చేయాలని మన ద్వారా ఎంపికైన ఎంపీలను కూడా రాజీనామా చేయాలని డిమాండ్ చేయాలి. అలాగే వక్ఫ్ బోర్డు కమిటీ చైర్మన్ లు డైరెక్టర్లు మరియు మైనార్టీ సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మన్లు కూడా రాజీనామాలు చేయాలని పిలుపు ఇవ్వాలి. ఆ విధంగా పోరాడాలి అన్ని ఆవాజ్ జిల్లా కార్యదర్శి మస్తాన్వలి



కోరుతున్నారు. మరియు ఈ ఆస్తులు దర్గా వి కానీ మసీదులవి కానీ పీర్ల సావిల్లవి గాని కొందరు పెద్దలు లబ్ధి పొందుతున్నారు వారే అధికారంలో కొనసాగుతున్నారు. వారే డబ్బున్న వాళ్లు గా చలామణి అవుతున్నారు. పేద ప్రజలకు ఎక్కడ ఉపయోగపడడం లేదు ఈ స్థలాల్లో ఎక్కడైనా పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చారా కబుర స్థానాలు కట్టుకోవడానికి ఇచ్చారా గమనించాలని కోరుతున్నాను. వీటిని అమ్ముకుంటూ అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీ వారికి లంచమిస్తూ వారు బాగుపడుతున్నారు. నంద్యాలలో అటువంటి ఘటనలు చాలా ఉన్నాయి. ఇవి ముస్లిం సోదరులే చేస్తున్నారు వారి ద్వారా అన్ని పార్టీల్లో ఉన్నవారు కొనుగోలు చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు నంద్యాల జిల్లాలోనే కాకుండా ఇటువంటి సంఘటనలు జరుగుతున్నవి వీటి పైన కూడా పోరాడి పేద ప్రజలకు పేద విద్యార్థులకు మేలు చేకూర్చాలి ఇటువంటి స్థలాలు ఉన్నచోట ప్రతి ఒక్కరూ ఉర్దూ అధికార భాషగా ఉండాలని కోరుకున్నారు కానీ ఉర్దూ కాలేజీలు లేవు ప్రతి మండలంలో ఉర్దూ స్కూలు కాలేజీ అలాగే హాస్టల్ వసతులు కల్పించి అందరికీ విద్యాబోధన చేస్తే వారు విద్య ద్వారా అభివృద్ధి చెందగలుగుతారు మరియు అటువంటి స్థలాల్లో చదువుకున్న విద్యావంతులు వ్యాపారాలు చేసుకునే చిన్న వారు ఉపాధి కల్పన కొరకు స్థలాలు కేటాయించి లీజుకు ఇస్తే వారు బాగుపడడమే కాకుండా ప్రభుత్వానికి కూడా ఆదాయం వస్తుంది ఈ ఆస్తుల ద్వారా వచ్చే ఆదాయంలో అధికారులు సక్రమ నియంత్రణ లేకపోవడం తప్పుడు లెక్కలు చూపించిన వారి మామూలు వారు తీసుకొని లబ్ధి పొందనము జరుగుతున్నది మీరు కూడా ముస్లిం సోదరులే కానీ అందరూ దేవుని పేరు చెప్పి వారు బాగుపడుతూ పేద ప్రజలను బజారుపాలు చేస్తున్నారు ఈ ఆస్తులు లబ్ధి పొందే వారు బిర్యానీలు తింటూ బయట పోరాడే వారికి బరువులు పప్పులు పంచుతూ మీకోసమే మేమున్నామని తీయని మాటలు చెబుతున్నారు గమనించాలని కోరుతూ ప్రతి ఒక్కరూ 24వ తేదీ జరిగే అసెంబ్లీ సమావేశాల్లో టిడిపి వైసిపి జనసేన పార్టీల ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఏకగ్రీవంగా కేంద్రం తెచ్చిన ఆమోదం పొందని బిల్లును వ్యతిరేకిస్తాము పార్లమెంట్లో కూడా వ్యతిరేకిస్తామని తీర్మానం చేయాలి అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాన పాత్ర పోషించాలి ఏ నెలలో ముస్లింల పట్ల సవతి తల్లి ప్రేమ చూపినట్లే అవుతుందని తెలియజేస్తున్నాను అన్నారు.

# గ్రామంలో నీటి సంరక్షణకు ఊపిరి పోస్తున్న జలశక్తి అభియాన్

**-మహాదేవపురం గ్రామ సర్పంచ్ పెద్ది రమణయ్య ఆధ్వర్యంలో బోరు ఏర్పాటు.**

ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల ఫిబ్రవరి 19:



కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన జలశక్తి అభియాన్ కింద భవిష్యత్తు తరాలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా దాహం తీర్చేలా బాటలు వేసేందుకు శిరివెళ్ల మండలంలో మహాదేవపురం గ్రామం నీటి వసతి సరిగా లేకుండా ఉండడంతో ఎంపిక చేశారు.కేంద్ర జలశక్తి బోర్డు ఆధ్వర్యంలో మహాదేవపురం గ్రామంలో భూగర్భ జలాల సంరక్షణ వినియోగం, యజమాన పద్ధతిలో కోసం గ్రామ సర్పంచ్ పెద్ది రమణయ్య ఆధ్వర్యంలో గ్రామంలో బోరు వేయడం జరిగింది. అనంతరం సర్పంచ్ పెద్ది రమణయ్య మాట్లాడుతూ ప్రజలు తాగునీటికి ఉపయోగించే బోర్లు, బావులు ఇతర వనరులతో నీటి పరీక్షలు కోసం నిర్వహించినట్లు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. నీటిలో బ్యాక్టీరియా, కెమికల్ సంబంధించిన కలుషితలను నాణ్యత పరీక్షలు గుర్తించడానికి బోరును ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ప్రజలకు నీటికి సంబంధించిన వ్యాధులు ఏ ఇబ్బంది కలగకుండా ప్రత్యేకంగా చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు.ఈ బోరు వేసిన కొన్ని రోజుల తర్వాత బోరు వేసినటువంటి నీటిని పరిశీలించిన తర్వాత కేంద్ర జలశక్తి బోర్డు వారు పంచాయతీకి అప్పజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు మంజూరు చేయాలి.

**-ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు డిఎస్సి నిర్వహించాలి.**

**-ఈ ఐ వై ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శిజి. నాగరాముడు డిమాండ్.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 19: రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ఖాళీ పోస్టులు భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర పిలుపు భాగంగా డిఆర్ఓ కి జరిగింది.ఈ సందర్భంగా AIYF జిల్లా కార్యదర్శినాగ రాముడు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మొదటి సంతకం చేశారు. కానీ నోటిఫికేషన్ వెలుబడలేదు. నోటిఫికేషన్ లేక లక్షలాదిమంది నిరుద్యోగులు కోచింగ్ సెంటర్లో లక్షల్లో ఫీజులు చెల్లించి నోటిఫీకేషన్ వెలువడక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, అదేవిధంగా అనంతపురం, కర్నూలు, కడప, ప్రకాశం, నెల్లూరు, అల్లూరి సీతారామరాజు జిల్లాల పోస్టులలో అన్యాయం జరిగిందని తగిన పోస్టులు మంజూరు చేయలేదని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారనీ వారు అన్నారు. కావున తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకువెళ్లి అభ్యర్థులకు న్యాయం జరిగేలా అన్ని జిల్లాలకు స్థానిక అవసరాల రీత్యా పోస్టుల మంజూరు జరిగేలా , త్వరితగతిన డీఎస్సీ నోటిఫికేషన్ అన్ని వివరాలతో వెలువడేలా కృషి చేయాలని లేనిపక్షంలో అఖిల భారత యువజన సమాఖ్య గా ఉద్యమాలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో డోన్ మండల ఏఐవైఎఫ్ అధ్యక్షులు కార్యదర్శి పృథ్వి కుమార్, హరికృష్ణ, డోన్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు దివాకర్, రజాక్, నాయకులు శివ,రాజు,బాలు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి పి4 సర్వే ప్రక్రియ ప్రారంభం

**-పి4 సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించండి.**

**-మార్చి 2వ తేదీలోగా సర్వే పూర్తి కావాలి. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఫిబ్రవరి 19:




సున్నా పేదరికమే లక్ష్యంగా గ్రామాల్లో సచివాలయ సిబ్బందిచే పి4 సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంపీడీఓలను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పి4 సర్వే ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సిపిఓ వేణుగోపాల్, డిఎల్డిఓ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్లాన్ లో భాగంగా పేదరిక నిర్మూలనకు పి-4 (ప్రభుత్వ- ప్రైవేటు- ప్రజల భాగస్వామ్య) విధాన సర్వే ప్రక్రియను సచివాలయ సిబ్బందిచే నేటి నుండి పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను ఆదేశించారు. జీరో పావర్టీ, ఉద్యోగాల సృష్టి, నైపుణ్యత పెంపు, రైతు సాధికారత, త్రాగునీటి రక్షణ, వరల్డ్ క్లాస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, స్వచ్ఛ ఏపీ, మానవ వనరుల వినియోగం, శక్తి వనరుల నిర్వహణ, సాంకేతిక జ్ఞానం పెంపు తదితర పది సూత్రాల అనుసంధానంతో అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాల్సి ఉంటుందన్నారు. ఇందుకు సంబంధించి ప్రతి సచివాలయంలో పది సూత్రాల పట్టికను అతికించాలన్నారు. సున్నా పేదరికమే లక్ష్యంగా పి4 సర్వే ద్వారా సమాజంలో అట్టడుగు స్థాయిలో ఉన్న అతి నిరుపేదల జాబితాలు తయారు చేయాలన్నారు. చేపట్టిన సర్వే మార్చి 2వ తేదీలోగా పూర్తి చేసి నివేదికలు అందచేయాలని కలెక్టర్ ఆదేశించారు.దారిద్ర్యరేఖకు దిగువనన్న అట్టడుగు స్థాయి ఉన్న 20 శాతం కుటుంబాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సూచించిన ప్రొఫార్మాలో పూర్తి వివరాలను సేకరించాలని కలెక్టర్ తెలిపారు. ఆర్థికంగా ఉన్నత స్థాయిలో ఉన్న 10 శాతం కుటుంబాలను గుర్తించి వారిని అభివవృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. పరిపూర్ణ డేటా సేకరిస్తే ప్రభుత్వం సమర్థవంతంగా ప్రణాళికలు రూపొందించేందుకు అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రధానంగా తాండాలు, చెంచు కాలనీలు, స్లమ్ ఏరియాల్లో నివసిస్తున్న అట్టడుగు స్థాయి కుటుంబాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు.

# మహానంది పోలీస్ స్టేషన్ పరిధిలోని సీతారామపురం ఫ్యాక్షన్ పికెట్ ఆకస్మిక తనిఖీ.

**-నంద్యాల డి.ఎస్.పి మంద. జావళి ఆల్ఫోన్స్.**

ఆంధ్ర ప్రగతి మహానంది ఫిబ్రవరి 19:



నంద్యాల సబ్ డివిజన్ మహానంది పోలీస్ స్టేషన్ పరిధిలోని సీతారామపురం పోలీసు ఫ్యాక్షన్ పికెట్ ను ఆకస్మిక తనిఖీ చేసిన నంద్యాల డి.ఎస్.పిమంద.జావళి ఆల్ఫోన్స్. అనంతరం మంద. జావళి అల్ఫోన్స్ అక్కడ విధులలో ఉన్న పోలీస్ సిబ్బందితో మాట్లాడి గ్రామ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.నిరంతరం విధులలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎవరైనా కొత్త వ్యక్తులు గ్రామంలోకి వచ్చిన వారిపై నిఘా ఉంచాలి. గ్రామంలో అల్లర్లు గొడవలు జరగకుండా అప్రమత్తంగా ఉంటూ ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు అధికారులకు సమాచారం అందించాలని తెలియజేశారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

**-సందర్భంగా పాండురంగస్వామి గోశాలకు.ఫ్యాన్లు అందించిన స్ఫూర్తి సేవా సమితి.**

ఆంధ్ర ప్రగతి కర్నూలు ఫిబ్రవరి 19:




కర్నూలు జిల్లా పెద్దటేకూరు గ్రామ శివారులో వెలసిన రుక్మిణీ సహిత పాండురంగ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాండురంగ స్వామి గోశాలకు వేసవి కాలం వల్ల గోవులు చల్లగా ఉండాలనే ఉద్దేశంతో స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో స్ఫూర్తి దాతల సహకారం ఫ్యాన్లను ఇప్పించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జన్మదిన సందర్భంగా ఈ ఫ్యాన్లు స్ఫూర్తి సభ్యులు పాండురంగ స్వామి దేవస్థానం పీఠాధిపతి ఎల్లప్పస్వామికి అందించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి ఎల్లప్ప స్వామి మాట్లాడుతూ గోమాత సకల దేవతలకు నిలయమని గోవులకు సేవ చేయడం చాల శుభకరమని వేసవి తాపం నుంచి గోమాతలను కాపాడడానికి మంచి ఫ్యాన్లు ఇచ్చిన స్ఫూర్తి దాతలకు, సేకరించిన స్ఫూర్తి సేవా సంస్థ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్ఫూర్తి సేవా సంస్థ అధ్యక్షులు స్ఫూర్తి మధు మాట్లాడుతూ స్ఫూర్తి సంస్థ ఆధ్వర్యంలో మేము సేవా కార్యక్రమాలకు చేయూతనిస్తున్న దాతలకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. గోమాత సేవలో ప్రతి ఒక్కరు తరించాలని ఛత్రపతి శివాజీ మహారాజ్ జన్మదిన సందర్భంగా దాతలు ఇచ్చిన ఈ ఫ్యాన్లను దేవస్థానం గోశాలకు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి సేవా సంస్థ సభ్యులు చంద్ర, భాస్కర్, మోహన్ రెడ్డి, నారాయణ స్వామి, మరియు వెల్దుర్తి హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ అధ్యక్షులు హరి సింహానాయుడు, వైద్యం రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం.

ఆంధ్ర ప్రగతి కర్నూలు ఫిబ్రవరి 19:




ఎరుకుల సామాజిక వర్గానికి చెందిన మహిళ ప్రసన్న శ్రీ కు వైస్ ఛాన్సలర్ పదవి కేటాయించినందుకు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం విశ్వవిద్యాలయ ముఖాద్వారం ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్, చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప, అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రాఘవేంద్ర, జై భీమ్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు విజయభాస్కర్ లు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్ర లో మొదటి సారిగా ఎరుకుల సామాజిక వర్గానికి చెందిన మహిళకు వైస్ ఛాన్సలర్ పదవి కేటాయించడం శు భపరిణామం అన్నారు. ఎరుకుల సామాజిక వర్గానికి వైస్ ఛాన్సలర్ పదివి కేటాయించి సామాజిక న్యాయం పాటించిన చంద్రబాబు, లోకేష్, పవన్ క ళ్యాణ్, పురందేశ్వరి, మధుమూర్తి కి ధన్యవాదములు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మధు కృష్ణ, టి ఎస్ ఎస్ జిల్లా కార్యదర్శి వెంకటేష్,సీనియర్ విద్యార్థి నాయకులు పబ్బతి వెంకటేష్,విశ్వవిద్యాలయ నాన్ టీచింగ్ యూనియన్ నాయకులు రమేష్,మాలిక్,రఘు, విశ్వావిద్యాలయ టి ఎస్ ఎఫ్ నాయకులు యువరాజు తదితరులు పాల్గొన్నారు.

# యూరియాను అధిక రెట్లకు అమ్మితే చర్యలు.

**వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి.**

ఆంధ్ర ప్రగతి మహానంది ఫిబ్రవరి 19:




ఎరువుల డీలర్లు కృత్రిమ కొరత సృష్టించి యూరియాను అధిక రెట్లకు అమ్మితే చర్యలు కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి బి. నాగేశ్వరరెడ్డి హెచ్చరించారు. బుధవారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో బైసాని ట్రేడర్స్ ఎరువులు, పురుగు మందుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మండలంలోని ఎరువుల డీలర్లు కృత్రిమ కొరత సృష్టించి యూరియాను ఎం.ఆర్. పి కంటే అధిక ధరకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే వారి లైసెన్సులు సస్పెండ్ చేయడం లేదా రద్దు చేయడం జరుగుతుందన్నారు.. ఎరువుల డీలర్లు కచ్చితంగా రైతుకు ఫారం ఎం లోనే బిల్లులు ఇవ్వాలని , స్టాక్ రిజిస్టర్ లో ఏ రోజుకారోజు వివరాలు సక్రమంగా పొందుపరచాలని తెలియజేశారు. ఈపాస్ మిషన్ ద్వారానే ఎరువులను అమ్మాలని,ప్రతిరోజు స్టాక్ బోర్డ్ అప్డేట్ చేయాలన్నారు.స్టాక్ బుక్ నిలువలు, గోడౌన్ లో ఉండే భౌతిక నిలువలు ఒకే విధంగా ఉండేటట్లు చూసుకోవాలని తెలిపారు. మండలంలోని రైతులు యూరియా కొరకు ఎటువంటి ఆందోళన చెందవద్దని, రైతు సేవా కేంద్రాల ద్వారా యూరియాను ఎప్పటికప్పుడు అందిస్తున్నామన్నారు.

## చెత్తను ఎక్కడపడితే అక్కడ వేస్తే చట్టపరమైన చర్యలు.

### -పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్.



ఆంధ్ర ప్రగతి మహానంది ఫిబ్రవరి 19: దుకాణం దారులు చెత్తను ఎక్కడ పడితే అలా వేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి ముహమ్మద్ ఇర్ఫాన్ పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని నంద్యాల–గిద్దలూరు జాతీయ రహదారి, మహదేవపురం వెళ్లే రహదారి వద్ద ఉన్న దుకాణం దారులకు నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్క దుకాణం దారుడు తడి చెత్త, పొడి చెత్త డబ్బాలను ఏర్పాటు చేసుకొని అందులోనే వేయాలన్నారు. ఆ డబ్బాలలోని చెత్తను పంచాయతీ వారు కేటాయించిన వాహనం వచ్చినప్పుడు అందులోనే వేయాలన్నారు. రోడ్డుపై చెత్తను ఇష్టానుసారంగా వేయరాదని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అసంపూర్తిగా ఉన్న ఆర్ అండ్ బి డ్రైనేజీ నందు, మురుగునీరు వదలరాదన్నారు. ఒకవేళ దుకాణం దారులు చెత్తను ఇష్టానుసారంగా రోడ్లపై వేసినట్లయితే, గ్రామపంచాయతీ వారిచే చెత్తను శుభ్రపరిచి, ఆ అయ్యో ఖర్చును ఆ దుకాణం దారుడే భరించాలన్నారు.ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా చేస్తే, పంచాయతీరాజ్ సెక్షన్93,94, సబ్ సెక్షన్ (డి) 96,98 268 చట్ట ప్రకారం, 10 వేల నుంచి లక్ష రూపాయల వరకు జరిమానాలు విధించడమే కాకుండా, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ లింగమయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, పంచాయతీ సిబ్బంది రమణ, ఇతరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు మహానంది ఎస్సై కౌన్సిలింగ్.



ఆంధ్ర ప్రగతి మహానంది ఫిబ్రవరి 19: మహానంది మండలం గాజులపల్లి గ్రామ పరిధిలోని మెట్ట యందు మహానంది ఎస్ ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి బుధవారం సాయంత్రం ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. ఇష్టానుసారంగా ఆటోలు ఎక్కడ పడితే అక్కడ నిలపరాదన్నారు. ఆటోలు రోడ్డుపై ఆపకుండా, నిర్దిష్ట స్థలం చూసుకొని అక్కడ ఆపుకోవాలన్నారు.రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు పోలీసులకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.ఆటో డ్రైవర్లు రోడ్డు నిబంధనలు పాటించాలని, ఎవరైనా అతిక్రమించి ప్రయాణికులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆటో నడిపే ప్రతి ఒక్కరు విధిగా డ్రైవింగ్ లైసెన్స్, ప్రమాద బీమా కలిగి ఉండాలన్నారు. రోడ్డుపై ఎక్కడ పడితే అక్కడ ఆటోలు ఆపి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించవద్దాన్నారు. ఈ కార్యక్రమంలో మహానంది పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఓబులేసు,శేఖర్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ లెవెల్ సైన్స్ ఒలంపియాడ్ నందు గురు రాజా విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ.



ఆంధ్రప్రగతి నంద్యాల ఫిబ్రవరి 19: సుచిరిండియా ఫౌండేషన్ వారు నిర్వహించిన సివి రామన్ యంగ్ జీనియస్ స్టేట్ లెవెల్ సైన్స్ ఒలంపియాడ్ నందు శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులను సాధించినట్లుగా స్కూల్ డైరెక్టర్ పి. షేక్షావలి రెడ్డి తెలిపారు. హైదరాబాదు నగరం లలిత కళా తోరణం నందు సుచిర్ ఇండియా ఫౌండేషన్ చైర్మన్ లయన్ కిరణ్ ,తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు , ప్రముఖ సినీ నటుడు రావు రమేష్ చేతులమీదుగా గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందుకున్నారు. పి .సరయు ఆరో తరగతి విభాగంలో స్టేట్ లెవెల్ లో గోల్డ్ మెడల్ సాధించినది .వరుసగా మూడుసార్లు గోల్డ్ మెడల్ సాధించడం విశేషం పి ఇషాన్ రెడ్డి మూడో తరగతి జిఎస్ తారక్ రెడ్డి నాలుగో తరగతి ఏం.తేజన్విత, డి వైష్ణవి..ఐదో తరగతి, యువై. రోహిత్ ,ఎం.కార్తీక్ ఆరో తరగతి ఎస్. మహీధర్ రెడ్డి ఏడవ తరగతి..జీ.వరుణ్, ఎం .ప్రణీత ఎనిమిదో తరగతి..పి దీక్ష రెడ్డి ,ఏ.కీర్తన 9వ తరగతివిభాగంలో. జిల్లాస్థాయిలో ప్రధమ స్థానాన్ని సాధించి అతిధుల చేతుల మీదుగా జ్ఞాపికతో పాటు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ షేక్షావలి రెడ్డి మాట్లాడుతూ మా విద్యార్థులు స్టేట్ లెవెల్ సైన్స్ ఒలంపియాడ్ నందు అత్యుత్తమ ర్యాంకులు సాధించడం ఆనందదాయకం .మేము బ్రెయిన్ బాక్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు మాథ్స్ ,ఫిజిక్స్, బయాలజీ కెమిస్ట్రీ సబ్జెక్టు నందు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే ఓరియంటేషన్ ప్రోగ్రాం ద్వారా ప్రత్యేక శిక్షణ అందిస్తున్నాము అనడానికి ఈ ర్యాంకులే నిదర్శనమని తెలిపారు. విద్యార్థుల విజయాలకు పిక్నిక్ అందించిన ఒలంపియాడ్ ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు.

## కోట కందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఘనంగా హిందీ భాషోత్సవం.




ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ ఫిబ్రవరి 19: ఆళ్లగడ్డ మండలం కోట కందుకూరు గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు రాష్ట్రంలో అన్ని పాఠశాలల్లో నిర్వహిస్తున్న భాషో ఉత్సవాల లో భాగంగా భాషలలోనిన నైపుణ్యాలను పిల్లలందరూ పొందాలని పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి శకుంతలమ్మ అన్నారు. పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు కన్నయ్య మాట్లాడుతూ భారత దేశ భాష జాతీయ భాష మరియు రాజభాష హిందీ అని ప్రస్తుతము హిందీ భాషను ప్రపంచవ్యాప్తంగా 50 కోట్ల మంది మాట్లాడుతున్నారని. దేశభాషనే కాకుండా నేడు విశ్వవ్యాప్తమైన భాష హిందీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పరామేశ్వరుడు, వరమ్మ, కిరణ్, ప్రసాద్ రెడ్డి, నాగేశ్వర రెడ్డి, కృష్ణవేణి, దీన, నాగభూషణ్ రెడ్డి, సుమలత, రవి తదితరులు పాల్గొన్నారు.

# నూతన హెూలీ క్రాస్ సెంటినరీ చర్చి సందర్శన

# ఆత్మీయ యాత్ర విజయవంతం.!

**-నాగర్ కర్నూల్ ఎంబి చర్చ్ ఆధ్వర్యంలో 120 ఏళ్ల చరిత్ర కలిగిన నంద్యాల హెూలీ క్రాస్ మరియు నూతన హెూలీ క్రాస్ సెంటినరీ చర్చ్ సందర్శన.**






ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 19: –నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎంబి చర్చ్ ఆధ్వర్యంలో బుధవారం ఆత్మీయ యాత్ర విజయవంతంగా ముగిసింది.పతి సంవత్సరం ఎంబి చర్చ్ ఆధ్వర్యంలో ఆత్మీయ యాత్ర (స్పిరిచువల్ ట్రిప్) ద్వారా క్రైస్తవులు ఆత్మీయం,మానసికంగా బలపడడానికి దోహద పడేవిధంగా చర్చి చైర్మన్ పి.సంపత్ కుమార్ ఆధ్వర్యంలో హెూలీ క్రాస్ సెంటినరీ చర్చి అద్భుతమైన కట్టడాన్ని సందర్శించారు సుమారు 15 సంవత్సరాలు కష్టపడి ప్రార్థన పూర్వకంగా నిర్మించిన నంద్యాల హెూలీ క్రాస్ సెంటనరీ చర్చిని సందర్శించడం ఎంతో ఆశీర్వాదకరమని అన్నారు.నాగర్ కర్నూల్ ఎంబి చర్చ్ బృందానికి నంద్యాల హెూలీ క్రాస్ సెంటినరీ చర్చ్ కమిటీ వారు,పాస్టర్స్ ఘనంగా స్వాగతం పలకడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నంద్యాల హెూలీ క్రాస్ సెంటినరీ చర్చి వారు బుధవారం ప్రత్యేక ప్రార్థనలతో పాటు దైవ సందేశాన్ని అందించారు. అందునుబట్టి వారికి ఈప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అంతకుముందు నంద్యాల హెూలీ క్రాస్ సెంటినరీ చర్చ్ పాస్టర్ రెవరెండ్. భాస్కర్ బాబు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ సెంటినరీ మెనోనెట్ బ్రదరన్ చర్చ్ సంఘ విశ్వాసులకు, హెూలీ క్రాస్ సెంటనరీ చర్చి కమిటీ ఆహ్వానం పలికారు. ప్రత్యేక ఆరాధనలో పాటలు పడిన బిఎన్ సంపత్ కుమార్,వేద భాస్కర్ లకు అభినందనలు తెలిపారు.సుమారు 15 సంవత్సరాలు శ్రమించి నిర్మాణం చేసిన నూతన చర్చ్ ఈనెల 8వ తేదీన అత్యంత వైభవంగా ఘనంగా ప్రారంభించడం జరిగింది,మొట్టమొదటిసారి ఈ చర్చిని సందర్శించిన నాగర్ కర్నూలు సెంటినరీ మెనోనైట్ బ్రదరన్ చర్చి బృందం చరిత్రలో నిలిచిపోతారని అన్నారు.సుమారు 20 కోట్లతో నిర్మించబడ్డ హెూలీ క్రాస్ సెంటినరీ నూతన చర్చి నిర్మాణాన్ని రాజస్థాన్ పాల రాతితో అద్భుతమైన నిర్మితమైన చర్చ్,చరిత్రలో నిలుస్తుందని తెలిపారు. ఇక్కడికి ఎవరు ఏ అవసరతల నిమిత్తం వచ్చి దేవుని ప్రార్థిస్తారో వారి ప్రార్థనలు తప్పకుండా నెరవేరుతాయని అన్నారు. ఈ ప్రత్యేక ప్రార్థనలో నంద్యాల చర్చి చైర్మన్ జోసఫ్ బాబు, ట్రెజరర్ స్టీఫెన్, చర్చి పాస్టర్లు, నాగర్ కర్నూల్ నుండి ఎంబి చర్చ్ విశ్వాసుల బృందం సుమారు 300 మంది నూతన ఆలయాన్ని సందర్శించారు.

# జర్నలిస్టుల పక్షపాతి ఏపీయూడబ్ల్యూజే

**-జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడుతున్న సంస్థ ఏపీయూడబ్ల్యూజే.**

**-సోషల్ మీడియా పై నియంత్రణ అవసరం. -యూనియన్ డైరీ ఆవిష్కరణలో మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్.**



ఆంధ్ర ప్రగతి కర్నూలు, ఫిబ్రవరి 19: జర్నలిస్టుల సమస్యల కోసం, వారి హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్న యూనియన్ ఏపీయూడబ్ల్యూజే యూనియన్ అని మాజీ రాజ్యసభ సభ్యులు కేజీ వెంకటేష్ అన్నారు. బుధవారం ఆయన చాంబర్ లో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఆవిర్భవించిన ఏపీయూడబ్ల్యూజే ఉన్న గత కొన్ని దశాబ్దాలుగా వారి హక్కుల కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తూనే ఉందన్నారు. జర్నలిస్టులకు ఎక్కడ ఏ సమస్య వచ్చినా ముందుండి పోరాటం చేస్తున్న యూనియన్ ఏపీయూడబ్ల్యూజే అన్నారు. గతంలో న్యూస్ పేపర్లు, ఎలక్ట్రానిక్ మీడియా ఛానల్లు మాత్రమే ఉండేవని, ప్రస్తుతం సోషల్ మీడియా వచ్చిన తర్వాత చాలామంది యూట్యూబ్ ఛానల్ పెట్టుకుని ఎవరికి నచ్చిన విధంగా వారు వార్తలు ఇస్తున్నారని అన్నారు. యూట్యూబ్ ఛానల్ చేస్తున్న హడావుడి వల్ల మెయిన్ స్ట్రీమ్ మీడియాకు కూడా ఆదరణ తగ్గిపోయే పరిస్థితి ఉందన్నారు. యూట్యూబ్ ఛానల్స్ విషయంలో కొన్ని నిబంధనలు అవసరమని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆ దిశగా ఆలోచించి చట్టాలు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. యూనియన్లు కూడా సోషల్ మీడియా విషయంలో తమ వైఖరి తెలియజేయాలని సూచించారు. సోషల్ మీడియా కట్టడి చేయకపోతే భవిష్యత్తులో జర్నలిస్టులకు విలువ లేకుండా పోతుందని సూచించారు. కనుక ఎవరు జర్నలిస్టులో ఎవరు కాదు యూనియన్లు కూడా గుర్తించుకొని వారికి సహకారం అందించాలని సూచించారు. జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చిన తాము ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ నాయకులు జీ కొండప్ప, కే నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బయ్య, జిల్లా గౌరవ సలహాదారులు వైవీ కృష్ణా రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్ రాజు, ప్రధాన కార్యదర్శి కె శ్రీనివాస్ గౌడ్, జిల్లా కోశాధికారి అంజి, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ సుంకన్న, సీనియర్ జర్నలిస్టు శ్రీకాంత్, రాష్ట్ర సమితి సభ్యులు కే దేవేంద్ర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు జాలవాడి బాషా, జిల్లా సహాయ కార్యదర్శి అవినాష్, వీడియో జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు స్నేహల్, నాయకులు సూర్య బాబు, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాండురంగపురం గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తాం

### ఎన్ఎండి ఫిరోజ్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ ఫిబ్రవరి 19: నంద్యాల మండలం పాండురంగాపురం గ్రామాన్ని అన్ని విధాలుగా మరింత అభివృద్ధి చేస్తామని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు.నంద్యాల నియోజకవర్గంలోని పాండురంగాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , మార్కెడ్ డైరెక్టర్ తులసి రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించి, గ్రామస్థుల సమస్యలు,త్రాగుసాగు నీటి సమస్యలు, పెండింగ్ పనులు, గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు గురించి నేరుగా గ్రామసులతో మాట్లాడి వారి సూచనలు అభిప్రాయాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు పాండురంగాపురం గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ కాలువలు వ్యవస్థ, ఓవర్ హెడ్ ట్యాంక్ ప్రారంభం చాపిరేవుల, పుసులూరు మార్గం అభివృద్ధి, రైతులకు సాగునీటి అందుబాటు వంటి ముఖ్య సమస్యలను ఫిరోజ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరుక్ గారి దృష్టికి తీసుకువచ్చి తక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ పాండురంగాపురం గ్రామంతో తమ కుటుంబానికి ప్రత్యేక అనుబంధం ఉందని, రాజకీయ లాభనష్టాల కంటే గ్రామాభివృద్ధే తమ కుటుంబానికి ముఖ్య లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధికి ఎల్లప్పుడూ తమ కుటుంబం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉందని, ప్రజల కోరికల మేరకు ఈ విషయాలను త్వరలోనే రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారి దృష్టికి తీసుకెళ్లి పాండురంగాపురాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు మనియార్ ఖలీల్ అహ్మద్ గారు, 19 వార్డు టిడిపి ఇన్చార్జ్ షేక్ మున్న , 15వ వార్డు టిడిపి సీనియర్ నాయకులు నాగేశ్వరరావు , బద్రిశెట్టి రవి , అడ్వకేట్ బాబురావు , ఇసుక చాంద్ మరియు పాండురంగాపురం గ్రామాభివృద్ధి కమిటీ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# శాంతినికేతన్ స్కూల్లో ఇంగ్లీష్ ఎంక్లేవ్-2025





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 19: ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ఇంగ్లీష్ ఎన్ క్లేవ్ షో 2025"కార్యక్రమం బుధవారం గ్రాండ్ గా ప్రారంభమైంది. ఈ కార్యక్రమమునకు శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ సుధాకర్ మరియు శ్రీమతి రమ్యా రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల నందు ఏర్పాటుచేసిన శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల 'జెండా ఆవిష్కరణ' జరిగింది. ఈ ప్రదర్శనలో పాఠశాల విద్యార్థులు తమ ఆంగ్ల భాషా నైపుణ్యాలను ప్రదర్శిస్తూ, సృజనాత్మకతను నైపుణ్యాన్ని చూపించారు. ఈనాటి కార్యక్రమంలో భాగంగా



పాఠశాల నందు విద్యార్థుల పలు ఆసక్తికరమైన ప్రదర్శనలు,నాటికలు, ఉపన్యాసాలు, డిబేట్లు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు ఎంతో అద్భుతంగా ఉన్నాయని, విద్యార్థుల సృజనాత్మకతను గుర్తించేవిగా అందరినీ ఆకర్షించాయని తెలియజేశారు. ఈ కార్యక్రమం నేటితోనే కాక గురువారం కూడా కొనసాగుతుందని,రేపటి కార్యక్రమాలు రసవత్తర అంశాలు, వినూత్న ప్రదర్శనలతో అందరినీ ఎంతగానో అలరిస్తాయని వివరించారు. ఆంగ్ల భాషాభిమానులు మరియు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించాలని తెలియజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేశారు.

# ఎన్నికల కోడ్ నిబంధనలు బేఖాతర్

**అధికారుల ఆదేశాలను ధిక్కరించిన జగన్ -గుంటూరు యార్డుకు భారీ కాన్వాయ్‌తో రాక**

**గుంటూరు,ఫిబ్రవరి 19 ఆంధ్ర ప్రగతి** :వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బుధవారం గుంటూరు పర్యటనలో భాగంగా మిర్చి యార్డ్ కు వెళ్లి రైతులను పరామర్శించారు. ఎన్నికల కోడ్ కారణంగా రాజకీయ సమావేశాలు, సభలకు అనుమతి లేదని, జగన్ గుంటూరు పర్యటనకు రావద్దని, ఈసీ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినా వాటిని జగన్ భేఖాతరు చేశారు. జగన్ రాక నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు జై జగన్ అంటూ వీరంగం సృష్టించారు.రైతులను పరామర్శించి.. వారితో మాట్లాడిన అనంతరం ప్రతిపక్ష నేతకు ప్రోటోకాల్ ఇవ్వటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆరోపించారు. ఎన్నికల కోడ్ అంటూ కనీసం పోలీస్ అధికారులు లేకుండా చేశారని అన్నారు. రాష్ట్రంలో ఏ పంటకు కనీసం మద్దతు ధర లేదని, మిర్చి రైతుల పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. తమ ప్రభుత్వంలో అత్యధిక మద్దతు ధర ఇచ్చి రైతుల్ని ఆదుకున్నామని చెప్పారు. ఇప్పుడు రైతు సమస్యలపై మాట్లాడటానికి వస్తుంటే అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ 'తప్పకుండా మా ప్రభుత్వం వస్తుంది.... ఆరోజు చంద్రబాబుకి కనీసం సెక్యూరిటీ లేకుండా చేయగలం.. సచివాలయానికి మిర్చి యార్డ్‌కు ఎంత దూరం ఉంది... రైతుల కష్టాలు కనీసం నీకు పట్టడం లేదు' అని జగన్ తీవ్రస్థాయిలో విమర్శించారు.



కృష్ణా, గుంటూరు జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉందని రాజకీయ నేతలు ఎలాంటి సభలు, సమావేశాలు నిర్వహించరాదని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో జగన్ గుంటూరు పర్యటన కోసం మంగళవారం ఈసీకి అనుమతి కోరారు. అందుకు ఈసీ నిరాకరించింది. ఎన్నికల కోడ్ అమలులో ఉందని పర్యటించవద్దని ఆదేశించింది. ఈసీ ఆదేశాలను జగన్ ఉల్లంఘించి.. బుధవారం గుంటూరులో పర్యటించారు. యార్డ్‌లోకి వస్తే కేసులు నమోదవుతాయని గుంటూరు జిల్లా కలెక్టర్ హెచ్చరించినా వాటిని జగన్, వైఎస్సార్‌సీపీ నేతలు పట్టించుకోలేదు. అధికారుల ఆదేశాలు లెక్కచేయకుండా జగన్ గుంటూరు మిర్చి యార్డ్‌కు వెళ్లారు. ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో మిర్చి యార్డులో రాజకీయ ఫోటోలు, ఫ్లెక్సీలు, సమావేశాలు నిర్వహించడం నిషేధం అంటూ అధికారులు మైకులో ప్రచారం చేశారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామంటూ ఎన్ఫోర్స్ మెంట్ చేశారు. అయితే జగన్ పర్యటన జరిపేందుకు పార్టీ నేతలు ఏర్పాట్లు చేశారు. ఎలాగైనా జగన్ గుంటూరు పర్యటనకు వస్తారని ఆ పార్టీ నేతలు స్పష్టం చేశారు.

## పిల్ల సైకో వంశీని పరామర్శించేందుకు

# పెద్ద సైకో వచ్చాడు

### జగన్ పై బుద్దా వెంకన్న మరోసారి తీవ్ర విమర్శలు

**అమరావతి,ఫిబ్రవరి 19 ఆంధ్ర ప్రగతి** : మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ పై టీడీపీ నేత బుద్దా వెంకన్న మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. నేడు మీడియాతో మాట్లాడుతూ... పిల్ల సైకో వంశీని పరామర్శించేందుకు పెద్ద సైకో వచ్చాడని ఘాటు వ్యాఖ్యలు చేశారు. పోలీసులు ఎక్కడున్నా వారి బట్టలు ఊడదీస్తానని చెప్పడం జగన్ సైకో నైజాన్ని మరోసారి బయట పెట్టిందని దుయ్యబట్టారు. రేపు జగన్ తన పిల్లలను కలవాలన్నా కూడా అదే పోలీసుల అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని బుద్దా వెంకన్న గుర్తు చేశారు. వంశీని కలిసిన జగన్... నందిగం సురేశ్ ను ఇలా ఎందుకు కలవలేదని ప్రశ్నించారు. ఇక కొడాలి నాని, వల్లభనేని వంశీ, దేవినేని అవినాశ్ అంటే చంద్రబాబుకు అసూయ అని చెప్పడం నవ్వు తెప్పిస్తుందన్నారు. అందుకే జగన్ వ్యాఖ్యలు చూసి వంశీ భార్య అక్కడే నవ్వుకున్నారని, కావాలంటే వీడియో చూసుకోవాలని తెలిపారు. కొడాలి నాని నిన్న జగన్‌తో వచ్చి... మళ్లీ అప్పుడే వెళ్లిపోయారని, సవాళ్లు చేసిన నానికి ఎందుకంత భయం అని ప్రశ్నించారు.గుడివాడలో కొత్త అభ్యర్థి చేతిలో కొడాలి నాని ఓడిపోయినా సిగ్గు రాలేదా అని దుయ్యబట్టారు. వంశీ, నానిలను నిజంగా లోపల వేయాలంటే నెల్లోనే జైలుకు పంపే వాళ్లమన్నారు. విజయవాడలో బీభత్సం సృష్టించాలని జగన్ ప్లాన్ చేశారని ఆరోపించారు. జగన్ హయాంలో అదే పోలీసులను వాడుకుని మా వాళ్లపై అక్రమ కేసులు పెట్టించారని, ఇప్పుడు అదే పోలీసుల సంగతి చూస్తానని ఆయన బెదిరించడం ఏంటని మండిపడ్డారు. ఈసారి పులివెందులలో



కూడా జగన్ ఓటమి ఖాయమని బుద్దా వెంకన్న పేర్కొన్నారు. వంశీ, నాని వ్యాఖ్యల వల్లే వైసీపీకి నష్టం జరిగిందని, స్వయంగా ఆ పార్టీ వాళ్లే అంటున్నారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో లా అండర్ కంట్రోల్‌లో ఉందన్నారు. ఇప్పుడు ఇది చెడగొట్టడమే లక్ష్యంతో జగన్ కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వంశీని పరామర్శించిన జగన్ చరిత్రహీనుడిగా మిగిలారన్నారు. వంశీ రౌడీయిజం, బూతుల గురించి జగన్ కు తెలియదా అని ప్రశ్నించారు. వంశీ, కొడాలి నాని, అవినాశ్ ల దాడులు, బూతులను జగన్ సమర్థించారని మండిపడ్డారు.ఇప్పుడైనా జగన్ ప్రజలకు మేలు చేసేలా పని చేయాలని హితవు పలికారు. వంశీ, కొడాలి నానిల నోటి దూల వల్ల ఎంతో మంది ఇబ్బందులు పడ్డారన్నారు. ఇప్పుడు వాళ్లిద్దరి పాపం పండిందని... చట్టపరంగా చర్యలు తప్పవన్నారు. తాము వాళ్లలాగా చట్టవిరుద్ధంగా పని చేయబోమని, అధికారమదంతో వాగిన వారంతా జైలుకి వెళ్లక తప్పదని బుద్దా పేర్కొన్నారు.

## అసెంబ్లీకి వెళ్లి పాలక పక్షాన్ని నిలదీసే ధైర్యం జగన్ కు లేదు



**విజయవాడ జైల్లో వంశీని పరామర్శించిన జగన్**

**నేరస్తులను పరామర్శించే జగన్ కు అసెంబ్లీకి వెళ్లేందుకు ముఖం చెల్లడంలేదని విమర్శలు**

**ప్రజలు 11 మందిని గెలిపిస్తే అసెంబ్లీకి వెళ్లకుండా మారాం చేస్తున్నారంటూ ట్వీట్**

**అమరావతి,ఫిబ్రవరి 19 ఆంధ్ర ప్రగతి** :
వైసీపీ అధినేత జగన్ నిన్న విజయవాడ జైలుకు వెళ్లి వల్లభనేని వంశీని పరామర్శించడంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. జగన్ కు నేరస్తులను, దౌర్జన్యం చేసిన వాళ్లను జైలుకెళ్లి పరామర్శించేందుకు సమయం ఉంటుంది కానీ... ప్రజల కోసం అసెంబ్లీకి వెళ్లేందుకు మాత్రం ముఖం చెల్లదు అని ధ్వజమెత్తారు. ప్రెస్ మీట్లు పెట్టి పురాణం అంతా చెప్పే తీరిక దొరుకుతుంది కానీ... అసెంబ్లీలో పాలకపక్షాన్ని నిలదీసే ధైర్యం జగన్ కు లేదని విమర్శించారు.

"ప్రజలు 11 మందిని గెలిపిస్తే అసెంబ్లీకి రాకుండా మారాం చేసే వైసీపీ అధ్యక్షుడికి, ఆ పార్టీ ఎమ్మెల్యేలకు ప్రజల మధ్య తిరిగే అర్హత లేదు. ప్రజల సమస్యల మీద మాట్లాడే నైతికత అసలే లేదు. ఈసారైనా వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లాలని డిమాండ్ చేస్తున్నాం అసెంబ్లీ వేదికగా కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి. ఈసారి కూడా అసెంబ్లీకి వెళ్లే దమ్ము లేకుంటే వైసీపీ ఎమ్మెల్యేలు వెంటనే రాజీనామా చేయాలి" అంటూ షర్మిల ట్వీట్ చేశారు.

## జాతీయస్థాయిలో మెడల్ సాధించిన విద్యార్థిని.



ఆంధ్ర ప్రగతి రుద్రవరం ఫిబ్రవరి 19:రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థులు,ఈనెల 13 14 15 తారీకులలో మహారాష్ట్రలోని నాసిక్ లో జరిగిన జాతీయ స్థాయి జంప్ రోప్ పోటీలలో పాల్గొనిన్నారు. అందులో విద్యార్థినిస్పందన బ్రాంజ్ మెడల్ సాధించడం జరిగిందని ప్రిన్సిపల్ నాగేశ్వరరావుపిడి శ్రీనివాసులు తెలియజేశారు. ఈ సందర్భంగాపాఠశాల ప్రిన్సిపల్ సంగెపు నాగేశ్వరరావు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో మెడల్ సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని ముమ్మందు ఇంకా ఎన్నో పథకాలు సాధించాలని, విద్యార్థినిని మరియు వారికి తగిన శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులు ను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సురేష్ కుమార్, ఉపాధ్యాయ బృందం నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏ. టీ. ఎల్ ల్యాబ్ నీ సందర్శించిన స్టేట్ కో ఆర్డినేటర్ వెంకటేష్.



**ఆంధ్ర ప్రగతి రుద్రవరం ఫిబ్రవరి 19:** రుద్రవరం ఆదర్శ పాఠశాల ఆటల్ టీకరింగ్ ల్యాబ్ ని ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు ఆధ్వర్యంలోస్టేట్ కమిటీ కో ఆర్డినేటర్ వెంకటేష్ ,జిల్లా సైన్స్ కొ ఆర్డినేటర్ సుందరయ్య , ఏ. టీ.ఎల్ హబ్ స్కూల్ ఇన్చార్జి నరసింహ సందర్శించారు. ఈ సందర్భంగాస్టేట్ కొ ఆర్డినేటర్ వెంకటేష్ మాట్లాడుతూ 21వ శతాబ్దానికి విద్యార్థుల అభ్యాస ప్రక్రియలలో సమూలమైన మరియు విధ్వంసక మార్పు అవసరం. ప్రతిరోజూ పరిశ్రమల కొత్త సాంకేతిక జోక్యాలు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న తయారీదారులను సృష్టించడానికి విద్యా వ్యవస్థను సవాలు చేస్తున్నాయి. అటల్ టింకరింగ్ ల్యాబ్ ( ఏటిఎల్, )కార్యక్రమం భారతదేశ విద్యా పర్యావరణ వ్యవస్థను విప్లవాత్మకంగా మారుస్తున్న జాతీయ ఉద్యమంగా మారింది. ఎందుకంటే దాని లక్ష్యాలు మరియు దార్శనికత జాతీయ విద్యా విధానం2020 ఎన్ ఈ పి, తో అందంగా ముడిపడి ఉన్నాయి. ఈ విట్ ద్వారా ఇంటరాక్టివ్ లెర్నింగ్ కోసం కృషి చేసే ఈ సందర్శన అని అన్నారు. సైన్స్ కొ ఆర్డినేటర్ సుందరయ్య మాట్లాడుతూ విద్యార్థులు అందరూ తప్పకుండా కొత్త ఆవిష్కరణలు చేసి పరిష్కారాలను సృష్టించగల సౌకర్యవంతమైన కార్యస్థలాలను పెంపొందించడంలో (ఎటిల్ )యొక్క సద్గుణాలను నొక్కి చెప్పారు. (ఏటీఎల్) మన సమాజంపై దాని సానుకూల ప్రభావాన్ని అంచనా వేయడానికి నిదర్శనంగా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రాజెక్ట్ లు చేసి మన స్కూల్ విజయాన్ని అందుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహ ఏ. టీ. ఎల్ ల్యాబ్ ఇన్చార్జి ఎస్తేర్ జాయిసీ వైస్ ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ , సీనియర్ కిరణ్ కుమార్ ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## 22 నుంచి 24 వరకు కడపలో ప్రాజెక్టుల మహాసభలు

**కరపత్రం విడుదల చేసిన ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం**



**అనంతపురం,ఫిబ్రవరి 19 ఆంధ్ర ప్రగతి** :: ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి గ్రామానికి త్రాగునీటి సాధనకై ఫిబ్రవరి 22 నుండి 24 వరకు కడప నగరంలో రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాల ప్రాజెక్టులు మహాసభను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో బుధవారం పుట్లూరు మండల అరకటివేముల గ్రామంలో ప్రాజెక్టుల మహాసభ కరపత్రాలు విడుదల చేయడం జరిగినది. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటి రామాంజనేయులు మాట్లాడుతూ, కరువు వలసలు ఆత్మహత్యలకు నిలయంగా మారిన రాయలసీమ శాశ్వతవిముక్తికి పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు పంట కాలువలకు పూర్తిగా నిధులు నీటి వివాదాలకు శాశ్వత పరిష్కారం, నికర జలాలు కేటాయించి ప్రతి గ్రామ పట్టణానికి త్రాగునీరు ప్రతి ఎకరాకు సాగునీరు, సాధించాలన్న లక్ష్యంతో మరో మారు ఉద్యమానికి సన్నద్ధం చేసేందుకు కడపలో జరుగు రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం, ప్రాజెక్టుల మహా సభను జయప్రదం చేయాలని కరువు సీమకు కృష్ణ జలాలే ఏకైక శరణ్యమని గతంలోనే రైతు సంఘాలు కమ్యూనిస్టు పార్టీలు పోరాటాలు చేశాయని ఆ పోరాటాల ఫలితంగా హంద్రీనీవా, గాలేరు, నగరి, ప్రాజెక్టులను తీసుకొని వచ్చారని కానీ నేటికీ ఈ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా కాలయాపన చేస్తున్నారని, రాష్ట్రంలో రాయలసీమ పేరు చెప్పి అన్ని ప్రాజెక్టుల ను పూర్తి చేస్తున్నామన్నారు గాని రాయలసీమలో ఉండే ఎండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయలేదన్నారు. వరుస కరువుతో ఇబ్బందులు పడుతూ వేసిన పంటలు పండక అప్పులు ఊబిలో కూరుకుపోయి రైతులు ఆత్మహత్యలు, ఆకలి చావుల, వలసలకు అనంతపురం జిల్లా నిలయమైనదన్నారు..


## హైదరాబాద్ టు విజయవాడ వెళ్లే వారికి 10శాతం రాయితీ

**హైదరాబాద్,ఫిబ్రవరి 19 ఆంధ్ర ప్రగతి** :పయాణికులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) విజయవాడ రూట్‌లో ప్రయాణించే వారికి ఈ గుడ్‌న్యూస్ అందించింది. హైదరాబాద్–విజయవాడ మార్గంలో ప్రత్యేక రాయితీలను ప్రకటిస్తున్నట్లు తెలంగాణ ఆర్టీసీ వెల్లడించింది. లహరి– నాన్ ఏసీ స్లీపర్ కమ్ సీటర్, సూపర్ లగ్జరీ సర్వీసుల్లో 10 శాతం రాయితీ, అదే రాజధాని ఏసీ బస్సుల్లో 8 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు టీజీఆర్టీసీ తెలిపింది. ఈ మేరకు బుధవారం ఆర్టీసీ యాజమాన్యం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ రాయితీతో కల్పించే డిస్కౌంట్ సదుపాయాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలని సూచించింది. టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ కోసం అధికారిక వెబ్‌సైట్‌ని సందర్శించాలని సూచించింది. ఈ విషయాన్ని టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ (ట్విట్టర్) వెల్లడించారు. విజయవాడ రూట్‌లో ప్రయాణించే వారికి టికెట్లపై ఆర్టీసీ డిస్కౌంట్ ఇస్తున్నట్లు తెలిపారు.

# అక్రమ వలసదారులపై ఉక్కుపాదం

### కాళ్లకు సంకెళ్లు..చేతులకు బేడీలు

### వీడియోను విడుదల చ ఏసిన ఎలన్ మస్క్



**వాషింగ్టన్,అమరావతి,ఫిబ్రవరి 19 ఆంధ్ర ప్రగతి** : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వచ్చిన తరవాత భారతీయులను అక్రమ వలసదారులుగా ముద్రవేసి తిరిగి పంపిన దారుణానికి సంబంధించిన వీడియోని వైట్ హౌస్ విడుదల చేసింది. విమానం ఎక్కే ముందు వలసదారులకు సంకెళ్లు వేయడాన్ని వీడియోలో చూడవచ్చు. 41 సెకన్ల వీడియోను ఎక్స్ సిఈఓ ఎలెన్ మస్క్ తన ఖాతాలో షేర్ చేస్తూ.. 'హహా వావ్' అనే వ్యాఖ్య చేశారు. చేతులు, కాళ్ళు కట్టి వలసదారులను బందీలుగా ఉన్నట్లుగా, కఠినంగా తనిఖీ చేస్తున్నట్లు వీడియోలో ఉంది. మానవ హక్కులను పూర్తిగా ఉల్లంఘించే షాకింగ్ దృశ్యాలు బయటకు వచ్చాయి. ట్రంప్ వలసదారులను బహిష్కరించే విధానానికి వ్యతిరేకంగా అనేకచోట్ల నిరసనల జరుగుతున్న నేపథ్యంలో ఈ వీడియోను విడుదల చేశారు. అదే సమయంలో ట్రంప్ ప్రభుత్వం 300 మందికి పైగా వలసదారులను పనామాలోకి అక్రమంగా తరలించింది. బహిష్కరించబడిన వారిలో ఎక్కువ మంది ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్, చైనా వంటి దేశాల నుండి వచ్చారు. వారి మొబైల్ ఫోన్లు, పాస్‌పోర్ట్‌లు జప్తు చేయబడ్డాయి. వారిని పనామాలో నిర్బంధంలో ఉంచారు. నివేదికల ప్రకారం, పనామాను స్వాధీనం చేసుకునేందుకు ట్రంప్ ఒత్తిడి వ్యూహంలో భాగంగా వలసదారులను పనామాలోకి అక్రమంగా తరలించారు. భారతదేశంతో సహా ఆసియా దేశాల నుండి వలస వచ్చిన వారిని అమెరికా బహిష్కరిస్తున్నందున, తాత్కాలిక ఆశ్రయాన్ని సిద్ధం చేయడానికి సిద్ధంగా ఉన్నామని కోస్టారికా మంగళవారం అధికారికంగా ప్రకటించింది. మొదటి దశలో 200 మంది ప్రయాణికులతో కూడిన విమానం బుధవారం దేశంలోని జువాన్ శాంటామారియా అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటుంది.

# హైకోర్టు బెంచ్ ఏర్పాటులో తుది నిర్ణయం మాదే

### ప్రభుత్వ ప్రతిపాదనకు వ్యతిరేకంగా పిటిషన్ దాఖలు

### విచారణను మూడు నెలలకు వాయిదా వేసిన హైకోర్టు



**అమరావతి,ఫిబ్రవరి 19 ఆంధ్ర ప్రగతి** : కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది .. హైకోర్టు బెంచ్ ఏర్పాటు విషయంలో ప్రభుత్వ ప్రతిపాదన సవాలు చేస్తూ దాఖలైన పిల్ పై హైకోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.. లా సెక్రటరీ హైకోర్టుకి పంపిన లేఖ నిబంధనలకు విరుద్ధమని పిటిషనర్ న్యాయవాది యోగేష్ అన్నారు. అయితే, బెంచ్ ఏర్పాటుపై తమదే తుది నిర్ణయమని న్యాయస్థానం పేర్కొంది.. ఆ లేఖ తమపై ప్రభావం చూపదన్న న్యాయస్థానం.. స్వతంత్రంగా మేం నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది.. వేర్వేరు రాష్ట్రాల నుంచి బెంచ్ ల ఏర్పాటు మీద వివరాలు తెప్పించుకున్నట్టు వ్యాఖ్యానించింది.. ఏపీలో బెంచ్ ఏర్పాటు అవసరం ఉందా లేదా అనే ఇతర అంశాల డేటాను తెప్పించుకుంటున్నామని న్యాయస్థానం చెప్పింది.. అసలు బెంచ్ ఏర్పాటుపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు కదా..? అప్పుడే ఎందుకు పిల్ దాఖలు చేశారని ఈ సందర్భంగా న్యాయమూర్తి ప్రశ్నించారు.. అసలు లేఖ ఇవ్వటమే న్యాయ వ్యవస్థలో జోక్యం చేసుకున్నట్టని.. అది నిబంధనలకు విరుద్ధమని పిటిషనర్ చెప్పారు. లేఖ సారాంశం బెంచ్ అవసరం ఇప్పటికే ఉందని, బెంచ్ ఏర్పాటుకి తీసుకున్నట్టు, బెంచ్‌ని కర్నూల్ లో ఏర్పాటు చేస్తున్నట్టు ఉందని.. ఇదంతా న్యాయ వ్యవస్థలో జోక్యం చేసుకున్నట్టే అని పిటిషనర్ పేర్కొన్నారు.. కాబట్టి బెంచ్ ఏర్పాటు ప్రతిపాదన పై స్టే ఇవ్వాలని కోరారు.. అయితే, మేం నిర్ణయం తీసుకున్న తర్వాత పిల్ అవసరం ఉండవచ్చు.. ఉండక పోవచ్చు.. కాబట్టి విత్ డ్రా చేసుకోవాలని పిటిషనర్‌కు సూచించింది హైకోర్టు.. కానీ, మళ్లీ పిల్ ÷ల్ చేయటానికి కొత్త అంశాలు లేవని ఈ పిల్ ను పెండింగ్ లో పెట్టాలని పిటిషనర్ కోరగా.. 3 నెలలకి వాయిదా హైకోర్టు వేసింది..

# సిఇసిగా బాధ్యతలు స్వీకరించిన జ్ఞానేశ్ కుమార్



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 19 ఆంధ్ర ప్రగతి** :భారత 26వ ప్రధాన ఎన్నికల కమిషనర్(సిఈసి)గా జ్ఞానేష్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మార్చి 2024 నుండి ఎన్నికల కమిషనర్‌గా ఉన్న ఆయన సోమవారం నాడు సిఈసిగా పదోన్నతి పొందారు. మంగళవారం పదవీ విరమణ చేసిన రాజీవ్ కుమార్ స్థానంలో జ్ఞానేష్ కుమార్ పోల్ ప్యానెల్ అధిపతిగా నియమితులయ్యారు. అయితే ఆయన నియామకాన్ని కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించింది. అర్ధరాత్రి సమయంలో సీఈసీ పేరు ప్రకటించడమేంటి? అని నిలదీసింది. ఇక ఆయన నియామకాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. బుధవారం విచారణకు రానున్నాయి.

---------------------------

# అబద్ధాలతో జగన్ రాజకీయ డ్రామాలు

**పచ్చి అబద్ధాలతో రైతులను తప్పుదోవ పట్టించే యత్నాలు**

**మిర్చియార్డు వద్ద తప్పుదోవ పట్టించేలా ప్రసంగాలు**

**జగన్ మానసిక స్థితిపై అనుమానాలు ఉన్నాయి**

**ఓటమి భారంతో స్పృహ లేకుండా మాట్లాడితే ఎలా**

**జగన్ తీరుపై ఘాటు విమర్శలు చేసిన మంత్రి అచ్చన్నాయుడు**



**అమరావతి,ఫిబ్రవరి 19 ఆంధ్ర ప్రగతి** :
మాటలు వింటుంటే ఆయన మానసిక స్థితి బాగాలేదనిపిస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. జగన్ పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. జగన్ మిర్చియార్డు వద్ద పచ్చి అబద్దాలు చెప్పారు. ఎవరైనా నవ్వుకుంటున్నారన్న స్పృహ కూడా లేదు. గుంటూరు మిర్చియార్డు ఇప్పుడు కొత్తగా రాలేదు.. గతంలోనూ ఉంది. జగన్ సొంత మీడియాలో అబద్దాలు ప్రచారం చేయిస్తున్నారని మండిపడ్డారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని.. ఓడిపోతే అందుకు కారణాలు సమీక్షించుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. 150 సీట్లతో అధికారంలోకి వచ్చిన వ్యక్తి.. ఐదేళ్లు ప్యాలెస్‌లకే పరిమితం అయ్యారని విమర్శించారు. ప్రతిపక్షాలు, మీడియా ఎంత ఘోషించినా ఐదేళ్లూ ప్యాలెస్‌లు వీడలేదన్నారు. ఇలాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉండొద్దనే ఈ ఎన్నికల్లో ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించారన్నారు. అధికారంలో ఉన్నా..విపక్షంలో ఉన్నా.. నిరంతరం ప్రజల కోసం పనిచేసేవాడే నిజమైన నాయకుడని చెప్పారు. రాష్ట్రంలో 11 జిల్లాల్లో మిర్చి పంట పండుతోంది. ధర రూ.13వేలకు పడిపోయిందని జగన్ అంటున్నారు. గత పదేళ్లలో మిర్చి ధరలు పరిశీలిస్తే.. అత్యధికంగా రూ.13వేలు ధర ఉంది. రెండేళ్లు మాత్రమే మిర్చి రైతులకు రూ.20వేలు ధర పలికింది. మిర్చి రైతులకు ఇబ్బందులున్న మాట వాస్తవం.. సాగు ఖర్చులు పెరిగాయి. పని లేకపోవడంతోనే జగన్ అనవసర విమర్శలు చేస్తున్నారు. ఐదేళ్లూ నాటకాలాడి ఇప్పుడేమో ప్రేమ ఒలకబోస్తున్నారు. జగన్ పాలనలో వ్యవసాయశాఖను పట్టించుకున్న పాపానపోలేదని విమర్శించారు. ఆదాయం తెచ్చే శాఖలకు జగన్ తాళం వేసి బిగించారు. ఇప్పుడు ఆయన వాటి గురించి మాట్లాడుతున్నారు. ఐదేళ్ల పాలనలో జగన్ రైతుల కోసం ఒక్క మంచి పని చూడా చేయలేదు. సెంటు భూమికి కూడా భూపరీక్షలు చేయించలేదు. వ్యవసాయశాఖను అటకపై పెట్టారు. వ్యవసాయ యాంత్రీకరణ కోసం ఒక్క పైసా ఖర్చు చేయలేదు. తాను పుట్టిన రాయలసీమ లోనూ డ్రిప్, స్పిం÷-రక్లర్లు ఇవ్వలేదు. జగన్ రైతులకు పెట్టిన రూ.1600 కోట్ల బకాయిలను మేం వచ్చాక చెల్లించాం. టమాటా ధర తగ్గితే మార్కెటింగ్ శాఖ ద్వారా కొనుగోలు చేశాం. ఈ 8 నెలల్లో ఎరువులు బఫర్ స్టాక్ పెట్టాం. ప్రకృతి విపత్తుల సమయంలో జగన్ ఏనాడూ పైసా ఇవ్వలేదు. మేం వెంటనే పరిహారం చెల్లించాం. రైతులకు మేలు చేయాలనేదే కూటమి ప్రభుత్వం ఆలోచన' అని అచ్చెన్నాయుడు అన్నారు.

# శ్రీశైలంలో శివరాత్రి శోభ

### యాగశాల ప్రవేశంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం - భారీగా ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు






**శ్రీశైలం,ఫిబ్రవరి 19 ఆంధ్ర ప్రగతి** :
ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటలకు ఆలయ ఈవో ఎం.శ్రీనివాసరావు, అర్చకులు, వేద పండితులు యాగశాల ప్రవేశం చేసి ఈ ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. భారీగా భక్తులు తరలిరానున్న నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లు చేశారు. భక్తులకు అదనపు క్యూలైన్ల నిర్మాణం, తాత్కాలిక వసతి, పార్కింగ్ ఏర్పాటు చేశారు. ఆలయ పరిధిలో స్వాగత తోరణాలను ఏర్పాటు చేయడంతో కొత్త కళను సంతరించుకుంది. బుధవారం రాత్రి 7 గంటలకు బ్రహ్మోత్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తూ ఆలయ ప్రధాన ధ్వజస్తంభంపై ధ్వజపటాన్ని ఆవిష్కరించనున్నారు. ఉత్సవాలు ఫిబ్రవరి 19 నుంచి మార్చి ఒకటో తేదీ వరకు.. అంటే మొత్తం 11 రోజుల పాటు కొనసాగనున్నాయి. ఈ వేడుకల కోసం ఆలయ యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. శ్రీశైలం ఆలయం రంగురంగుల విద్యుత్ దీపాలతో పెయింటింగ్‌లతో సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు భక్తులు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి సైతం లక్షలాదిగా పాదయాత్ర చేస్తూ నల్లమల కొండలు దాటుకుని శ్రీశైలం తరలివస్తారు. శ్రీశైలం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా భక్తుల సౌకర్యార్థం దేవస్థానం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. తాగునీరు, వసతి, వైద్యం, శ్రీస్వామి అమ్మవారి దర్శనానికి ప్రత్యేక క్యూలైన్లు.. మినరల్ వాటర్ ఎ÷-లాంట్లు, ప్రసాదం తదితర ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేశారు.ముఖ్యంగా శ్రీస్వామివారి దర్శనానికి భక్తులు ఐదురోజుల ముందు నుంచే పాదయాత్రతో శ్రీశైలం తరలివస్తారు. వారికోసం శ్రీశైలానికి 10 కిలోమీటర్లు దూరంలోని కైలాశద్వారం, భీమునికొలను, హటకేశ్వరం మెట్ల మార్గంలో వచ్చే భక్తులు సేద తీరేందుకు భారీ షెడ్లు నిర్మించారు. తాగేందుకు మంచినీటి ట్యాంకర్లను సిద్దం చేశారు. పాదయాత్రతో వచ్చే భక్తుల కోసం మట్టి రోడ్లను మరమ్మత్తులు చేసి రోడ్డుపొడువున గ్రావల్ పోసి ట్రాక్టర్లతో చదును చేయించారు. పలుసార్లు భక్తులు పాదయాత్రగా నడిచి వచ్చే బైర్లుటి, నాగులుటి వెంకటాపురం కైలాసద్వారం, భీముని కొలనను ఈవో శ్రీనివాసరావు అధికారులతో స్వయంగా వెళ్లి పర్యవేక్షించారు. శ్రీశైలం వచ్చిన భక్తులకు శ్రీస్వామి అమ్మవారి దర్శనానికి ప్రత్యేక క్యూలైన్లు.. అలాగే చంటి బిడ్డ తల్లులకు, వయవృద్ధులకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. అలానే క్యూ లైన్ లో దర్శనానికి వెళ్లే భక్తులకు దేవస్థానం ఈ సంవత్సరం 300 ప వాటర్ బాటిల్ ని కూడా అందజేయనుంది. వాటితో పాటు అల్పాహారం పాలు బిస్కెట్లు అందించనున్నారు. దీంతోపాటు ఈ సంవత్సరం భక్తులకు 24 తేదీ నుంచి 27వ తేదీ వరకు ఉచితంగా లడ్డును ఇవ్వనున్నట్లు యువ శ్రీనివాసరావు తెలిపారు ఉత్సవాలలో రోజుకు కోటి 35 లక్షల లీటర్ల నీటిని భక్తులు కు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. టూరిస్ట్ బస్టాండు, శివదీక్ష శిబిరాలు, ఆలయ ముందు భాగంలో భక్తులు విశ్రాంతి కోసం భారీ షేడ్లు, షామియానలు ఏర్పాటు చేసారు. పలు చోట్ల వైద్య శిబిరాలు, ఆలయ పరిసరాలలో అంబులెన్స్ లు కూడా అందుబాటులో ఉంచుతామని ఆలయ ఈవో శ్రీనివాసరావు అన్నారు. ఇందులో భాగంగా భక్తుల సౌకర్యార్థం చేపట్టవలసిన పనులపై ఇప్పటికే రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి అనగాని సత్యప్రసాద్ అనిత బీసీ జనార్దన్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి బృందం పర్యటించి దేవస్థానం జిల్లా అధికారులకు సలహాలు సూచనలు చేశారు. అలానే జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఎస్పీ ఆది రాజ్ సింగ్ రాణా, ఆలయ ఈవో శ్రీనివాసరావు సంయుక్తంగా సమీక్ష సమావేశాలు నిర్వహించారు.
శ్రీశైలంలో నేటినుండి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానుండడంతో ఈ సంవత్సరం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సుమారు 8 లక్షల పైన 11 రోజులపాటు భక్తులు వస్తారని ఈవో శ్రీనివాసరావు అంచనా వేశారు. అందులో భాగంగా ఆర్జిత సేవలు నిలుపుదల చేసి భక్తులందరికీ శ్రీస్వామివారి అలంకార దర్శనానికి అనుమతిస్తున్నట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. జ్యోతిర్ముడి కలిగిన శివస్వాములకు మాత్రమే రేపటి నుండి మార్చి 23 వరకు ఉచిత స్పర్శదర్శనం కల్పిస్తున్నామని అలానే మలధారణ కలిగిన శివస్వాములకు చంద్రావతీ కల్యాణ మండపం ద్వారా ప్రత్యేక దర్శన క్యూలైన్ ఏర్పాటు చేశామనన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ అంతరాయం లేకుండా క్షేత్ర పరిధిలో పలు చోట్ల 39 ఎకరాలలో వాహనాలకు పార్కింగ్ ఏర్పాటు చేశారు. శివరాత్రికి విచ్చేసే భక్తులకు 35 లక్షల లడ్డూలు అందుబాటులో ఉంచడంతోపాటు పలుచోట్ల లడ్డు కౌంటర్లను ఏర్పాటు చేశారు.. పాతాళగంగలో గంగ మెట్ల వద్ద అలానే రాజుల సత్రం వద్ద భక్తుల స్నానానికి షవర్లను ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. పార్కింగ్ ప్రదేశాల నుంచి ఆలయానికి వసతి గృహాలకు భక్తులు వెళ్ళడానికి ఇబ్బందులు లేకుండా 10 ఉచిత బస్సులను ఏర్పాటు చేశారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టం చేశామని భద్రతాపరంగా అన్ని చర్యలు తీసుకున్నామని ఆలయ ఈవో శ్రీనివాసరావు తెలిపారు.

# మరోమారు ఢిల్లీకి సిఎం చంద్రబాబు

**నేటి ఢిల్లీ సిఎం ప్రమాణానికి హాజరు**

**పనిలోపనిగా పలువురు కేంద్రమంత్రులతో భేటీ**

**రాష్ట్రానికి సంబంధించి పలు అంశాలపై చర్చ**



**అమరావతి,ఫిబ్రవరి 19 ఆంధ్ర ప్రగతి** :
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోమారు ఢిల్లీ వెళుతున్నారు. గురువారం ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి చంద్రబాబు నాయుడు హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో రాత్రికిఢిల్లీ చేరుకోనున్న ముఖ్యమంత్రి.. అక్కడ కేంద్ర మంత్రులతో కీలక భేటీలు నిర్వహించనున్నారు. ఈ భేటీలలో హోంమంత్రి అమిత్ షా, కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్, కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌లతో చంద్రబాబు భేటీ అయ్యే ఛాన్సుంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హోంమంత్రి అమిత్ షాతో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించి పలు ప్రాజెక్టులపై, అలాగే ఇతర సాయంపై చర్చించనున్నారు. ముఖ్యంగా రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి కేంద్ర సహాయం పొందేందుకు ఈ భేటీ ఎంతో కీలకంగా మారనుంది. రాష్ట్రంలో జరుగుతున్న పలు ప్రాజెక్టులను వేగవంతంగా అమలు చేసేందుకు నిధుల విడుదల చేయాలని అమిత్ షాతో ముఖ్యమంత్రి సమాలోచనలు చేయనున్నారు. దీంతోపాటు ప్రతిష్టాత్మక పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భేటీ కానున్నారు. ఈ భేటీలో పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి నిధుల విడుదల అంశంపై చర్చ జరగనుంది. ముఖ్యంగా ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలను 17,500 క్యూసెక్కుల నీటి తరలింపు సామర్థ్యంతో నిర్మించేందుకు అవసరమైన ఆర్థిక సాయంపై అభ్యర్ధన చేయనున్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో కూడా భేటీ కానున్నారు. ఈ భేటీలో ముఖ్యంగా మిర్చి రైతుల సమస్యలపై చర్చ జరగనుంది. ఇటీవల మిర్చి ధర పతనం కారణంగా ఆ రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి ఈ సమస్యపై కేంద్రం నుంచి సాయం కోరనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి ఇప్పటికే పలు మార్లు కేంద్రానికి లేఖలు రాసి, రైతులకు సరైన ధరలు, ప్రోత్సాహకాలు అందించాలని కోరారు. ఈ సమావేశాలు ముగించుకున్న తర్వాత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 20వ తేదీ రాత్రి తిరిగి అమరావతికి చేరుకోనున్నారు. ఈ సమావేశాలు రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి ఎంతో కీలకం కానున్నాయి. ముఖ్యమంత్రి ఢిల్లీ కార్యక్రమం తర్వాత అమరావతికి చేరుకుని, అక్కడి ప్రభుత్వ కార్యాలయాల పనులు, తదితర కార్యక్రమాలకు సంబందించిన ఆదేశాలు ఇవ్వనున్నారు. దీంతో ఈ ఢిల్లీ పర్యటన రాష్ట్ర ప్రజలకు చాలా ఉపయోగకరంగా మారే అవకాశం ఉందని ఆయా వర్గాలు అంటున్నాయి.



# రక్తదానం చేసి అభిమానాన్ని చాటుకున్న మణిశర్మ

ఐ అండ్ బ్లడ్ బ్యాంక్‌ను అభిమానుల దానంతోనే ఈ బృహుత్ కార్యాన్ని నిర్వహిస్తున్నానని చిరంజీవి చెబుతుంటారు. విశేషం ఏమంటే... సాధారణ ప్రజలు, చిరంజీవి అభిమానులే కాదు... సినిమా రంగానికి చెందిన ప్రముఖ నటీనటులు, సాంకేతిక నిపుణులు సైతం చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌కు రక్తదానం చేస్తుంటారు. కొంతమంది తమ జన్మదినాన్ని పురస్కరించుకుని కుటుంబ సభ్యులతో కలిసి రక్తదానం చేసిన సంఘటనలూ ఉన్నాయి. తాజాగా ప్రముఖ సంగీత దర్శకుడు మణిశర్మ రక్తదానం చేసి చిరంజీవిపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఇలా మణిశర్మ రక్తదానం చేయటం ఇది రెండోసారి. ఈ సందర్భంగా మణిశర్మ మాట్లాడుతూ "ఎప్పటి నుంచో రక్త దానం చేయాలని అనుకుంటున్నాను. నేను నా సంగీతాన్ని చిరంజీవిగారి సినిమాలకు అందించటం ద్వారా అభిమానాన్ని చాటుకున్నాను. ఇప్పుడు రక్తదానం చేయటం అనేది సంతోషంగా ఉంది. ఇది నా వంతు కర్తవ్యంగా భావిస్తున్నాను. లక్షలాది మంది ఇందులో భాగమయ్యారు. అందులో నేను ఒక బొట్టులాగా భావిస్తున్నాను. ఇలాంటి మంచి కార్యక్రమంలో అందరూ భాగం కావాలి" అన్నారు.

# ప్రభాస్ స్పీరిట్ ప్రాజెక్టులో డైరెక్టర్ వంగా కండీషన్స్





అగ్ర కథానాయకుడు ప్రభాస్, అర్జున్ రెడ్డి, యానిమల్ చిత్రాల దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో రాబోతున్న భారీ బడ్జెట్ చిత్రం 'స్పిరిట్'. దాదాపు రూ. 300 కోట్లకు పైగా బడ్జెట్‌తో రానున్న ఈ మూవీని టీ సిరీస్, భద్రకాళి పిక్చర్స్ నిర్మించనున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి అప్‌డేట్స్ కోసం ప్రభాస్ అభిమానులంతా కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ చిత్రం ఈ ఏడాది సమ్మర్‌లో సెట్స్ మీదకి వెళ్లనున్నట్లు టాక్ నడుస్తుంది. ఇదిలావుంటే ఈ సినిమా కోసం దర్శకుడు సందీప్ వంగా నటినటులందరికి కండిషన్స్ పెట్టబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే రాజమౌళి ఎస్ఎస్ఎంబీ ప్రాజెక్ట్ కోసం చిత్రబృందానికి కండిషన్స్ పెట్టిన విషయం తెలిసిందే. రాజమౌళి సినిమా కంప్లీట్ అయ్యేంతవరకు మూవీకి సంబంధించిన ఎటువంటి అప్‌డేట్‌లను బయటపెట్టడానికి వీల్లేదంటూ బాండ్ కూడా రాయించుకున్నాడు రాజమౌళి. అయితే ఇదే పనిని ఇప్పుడు సందీప్ కూడా చేయబోతున్నట్లు తెలుస్తుంది. ప్రభాస్‌తో తెరకెక్కించబోతున్న సినిమాకి సందీప్ కండిషన్స్ పెట్టబోతున్నట్లు తెలుస్తుంది. ఇందులో భాగంగానే సినిమాలో నటించే నటినటులతో పాటు హీరో హీరోయిన్లకి కూడా ఎటువంటి అప్‌డేట్స్ బయటపెట్టవద్దని బాండ్ రాసుకోబోతున్నట్లు తెలుస్తుంది. అలాగే ఈ సినిమాలో ప్రభాస్ లుక్‌కి సంబంధించి కూడా సందీప్ కండిషన్స్ పెట్టబోతున్నట్లు తెలుస్తుంది. మూవీలో ప్రభాస్ లుక్ కీలకం అని.. ఒకవేళ సినిమా షూటింగ్ మధ్యలో లుక్ మార్చుకున్న సినిమాకి ఎఫెక్ట్ పడుతుందని అందుకనే ఏది మార్చకుండా సినిమా అయ్యేవరకు ప్రభాస్ అలానే ఉండలాని సందీప్ ఆలోచిస్తున్నట్లు సమాచారం.

# గ్లామర్ పెంచేసిన వర్షబొల్లమ్మ

చైల్డ్ ఆర్టిస్ట్ గా వెండి తెరకు పరిచయమైంది అందాల భామ వర్ష బొల్లమ్మ. ఆతర్వాత పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేసింది. విజయ్ సేతుపతి హీరోగా నటించిన 96సినిమాలో స్టూడెంట్ గా కనిపించింది. అలాగే దళపతి విజయ్ నటించిన విజిల్ లోనూ ఆకట్టుకుంది. దళపతి విజయ్ విజిల్ సినిమాలో ఫుట్ బాల్ ప్లేయర్ గా కనిపించింది వర్ష. ఇక హీరోయిన్ గా మారిన తర్వాత ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన మిడిల్ క్లాస్ మెలోడిస్ తెలుగు తెరకు పరిచయమైంది. ఈ సినిమాలో తన క్యూట్ క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ తో ప్రేక్షకులను తన నటనతో ప్రేక్షకుల చూపును తనవైపు తిప్పుకుంది అందాల ముద్దుగుమ్మ వర్ష బొల్లమ్మ. పక్కింటి అమ్మాయిలా కనిపించే రూపంతో ఆకట్టుకుంటూ కుర్రకారును ఫిదా చేస్తోందీ బ్యూటీ.. తెలుగులో రీసెంట్ గా ఊరుపేరు భైరవకోన అనే సినిమాతో హిట్ అందుకుంది. ఈ మధ్య గ్లామర్ మీద కూడా ఫోకస్ పెడుతూ అప్పుడప్పుడు ఫొటోస్ తో ఆకట్టుకుంటుంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ థన్ ఆ బ్యూటీఫుల్ ఫోటోలను అభిమానులతో పంచుకుంటుంది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. తెలుగు, తమిళ్ భాషల్లో సినిమాలు చేస్తూ బిజీగా ఉన్న ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తుంది. గ్లామరస్ ఫొటోలతో కుర్రకారుకు నిద్రపట్టకుండా చేస్తుంది ఈ వయ్యారి భామ.





# రాజమౌళికి లవ్ ట్రాక్..

## అది నిజమేనా.. ఏఐ సృష్టా..?

టాలీవుడ్ అగ్ర దర్శకుడు రాజమౌళి సినిమాల్ని డైరెక్ట్ చేయడమే కాదు.. ఆయన తీసే సినిమాల్లో అప్పుడప్పుడు ఏదో ఒక మూలన అతిథి పాత్రలో మెరుస్తుంటారు. సై', 'మజ్ను', 'బాహుబలి', 'కల్కి 2898 ఏడీ' వంటి చిత్రాల్లో ఆయన కనిపించిన సంగతి తెలిసిందే. సినిమాల్లోనూ కాదు గతంలో ఓ సీరియల్‌లోనూ ఆయన నటించారు. దీనికి సంబంధించిన రేర్ వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. అందులో ఆయనకో లవ్ ట్రాక్ ఉంది. అది ఎవరితో అనుకుంటున్నారా? ఇప్పటి పాపులర్, హాట్ యాంకర్ రష్మీ గౌతమ్‌తో. వీరిద్దరికీ లవ్ స్టోరీ ఏంటి అనుకుంటున్నారా? అయితే ఈ స్టోరీ చదివేయండి.. ఇప్పుడు స్టార్ యాంకర్‌గా, నటిగా కొనసాగుతున్న రష్మీ కెరీర్ బిగినింగ్‌లో టీవీ సీరియల్స్ కోసం వర్క్ చేసింది. ఆమె ప్రధాన పాత్ర పోషించిన సీరియల్ 'యువ'. అప్పట్లో ట్రెండ్ సృష్టించిన ఈ సీరియల్‌లో రాజమౌళి గెస్ట్ రోల్‌లో కనిపించారు. ఇందులో రాజమౌళి రష్మీపై ఒక సరదా లవ్ ట్రాక్ ఉంటుంది. 'ఐ లవ్ యూ' అంటూ ఆమె తన మనసులోని మాట చెబుతుంది. అందులో రష్మి రేడియో జాకీగా పని చేస్తుంది. రాజమౌళి రేడియో వ్యూవర్‌గా రోజు గంటలపాటు మాట్లాడటంతో లవ్ పుట్టికొస్తుంది. అది ఎంత వరకూ వెళ్లింది అనేది ట్రాక్. దీనికి సంబంధించిన ఓ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. ఈ వీడియో చూసిన నెటిజన్లు వండర్‌గా ఫీల్ అవుతున్నారు. వీరిద్దరూ ఎప్పుడు నటించారు? ఇదెప్పుడు జరిగిందంటూ కామెంట్స్ పెడుతున్నారు. మరికొందరేమో ఇది నిజం కాదని.. ఏఐ జనరేటెడ్ వీడియో అని కామెంట్స్ చేస్తున్నారు. అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్ ప్రారంభించిన రాజమౌళి 'శాంతి నివాసం' అనే సీరియల్‌తో దర్శకుడిగా మారారు. తదుపరి ఆయన స్టూడెంట్ నం.1'తో వెండితెరకు దర్శకుడిగా పరిచయమయ్యారు. అక్కడి నుంచి ఆర్ఆర్ఆర్ వరకూ జక్కన్న సాధించిన ఘనత అందరికీ తెలిసిందే! ప్రస్తుతం ఆయన మహేశ్‌బాబు ప్రాజెక్ట్ కోసం వర్క్ చేస్తున్నారు.



# ఐపీఎస్,ఐఎఎస్‌లు పాసవ్వొచ్చు..

## కానీ అమ్మాయిలు సినిమాలకు రావడం కష్టం

సినిమా ఇండ్రస్ట్రీలోకి అమ్మాయిలు రావడంపై ఆసక్తికర విషయాలను పంచుకుంటి నటి ధన్య బాలకృష్ణన్. ఆమె కీలక పాత్రలో వస్తున్న తాజా చిత్రం బాపు ఏ ఫాదర్స్ సూసైడ్ స్టోరీ.. అనేది ఉపశీర్షిక. సీనియర్ నటులు బ్రహ్మాజీ, ఆమని, బలగం సుధాకర్ రెడ్డి ప్రధాన పాత్రల్లో వస్తున్న ఈ సినిమాకు దయా దర్శకత్వం వహిస్తుండగా.. అవసరాల శ్రీనివాస్, ధన్య బాలకృష్ణ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం ఈనెల 21న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించారు మేకర్స్. అయితే ఈ వేడుకలో ధన్య మాట్లాడుతూ.. బాపు అనే సినిమా నా కెరియర్‌లో నేను ఎప్పుడూ నా లైఫ్‌లో మర్చిపోని ఒక ప్రాజెక్ట్ ఇది. ఎందు కంటే ఎందుకంటే ఫస్ట్ టైం నా బాపు నాకు ఫోన్ చేసి చాలా గర్వంగా ఉందని చెప్పాడు ఈ సినిమా చేసినందుకు. సిటీ అనేది ఒక శరీరం అయితే పల్లెటూరు అనేది దాని ఆత్మ. అందుకు పల్లెటూరు మీద వచ్చే సినిమాలలో ఒక ఆత్మ దాగి ఉంటుంది. అందుకే మా నాన్న చెబుతుండేవాడు. ఎప్పటికి ఒక పల్లెటూరు కథ చేయమని.. ఇన్ని రోజులకు ఆ కల నేరవేరింది. ముందుగా నేను నటి అవుదాం అనుకుంటున్నాను అని చెప్పినప్పుడు మా నాన్న ఒకే చెప్పినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. సినిమా ఇండస్ట్రీలోకి అమ్మాయిలను పంపించడం అనేది చాలా పెద్ద విషయం. ఇండియాలో అయితే చెప్పాల్సిన పనిలేదు. మేము పాస్ అవ్వొచ్చు కానీ.. అమ్మ నాన్నల్ని ఒప్పించడం వాళ్ళ చుట్టాలు ఉన్న వాళ్ళని ఒప్పించడం అనేది చాలాకష్టం. అలాంటి పరిస్థితుల్లో నాన్న నన్ను నమ్మాడు. నేను ఇండ్రస్ట్రీకి వెళ్లిన అనంతరం కూడా ఎప్పుడు అక్కడ ఎలా ఉంది పరిస్థితి అని అడుగలేదు. అలాంటి ఫ్యామిలీకి అలాంటి నాన్నకి పుట్టినందుకు నేను చాలా గర్వపడుతున్నాను అంటూ ధన్య

# ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా తొలి సంచికపై అల్లు అర్జున్ ముఖచిత్రం

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కు అరుదైన గౌరవం లభించింది. ప్రఖ్యాత హాలీవుడ్ సినిమా వార్తల మ్యాగజైన్ 'ది హాలీవుడ్ రిపోర్టర్' ఇప్పుడు ది 'హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా' పేరిట భారత్ లోనూ అలరించనుంది. భారత్ లో ఈ మ్యాగజైన్ తొలి సంచికను అల్లు అర్జున్ ముఖచిత్రంతో తీసుకువస్తుండడం విశేషం. అల్లు అర్జున్: ది రూల్ పేరిట కవర్ పేజీ కథనం కూడా రూపొందించారు. అల్లు అర్జున్ హీరోగా తెలుగులో తీసిన పుష్ప-2 చిత్రం హిందీ సినిమా చరిత్రను తిరగరాసిందని ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా పేర్కొంది. అల్లు అర్జున్ ను స్టార్ ఆఫ్ ఇండియా అని అభివర్ణించింది. కాగా, అల్లు అర్జున్-సుకుమార్ కాంబినేషన్ లో వచ్చిన పుష్ప-2: ది రూల్ చిత్రం వరల్డ్ వైడ్ రూ.1,871 కోట్లు వసూలు చేసి భారతీయ సినీ చరిత్రలో సరికొత్త రికార్డు నమోదు చేసింది

